సంక్షిప్త వార్తలు



ఈఎస్‌డీ కమిషనర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న హరికృష్ణ

టీ-వాలెట్ రిజిస్ట్రేషన్‌లలో భూపాలపల్లి మీసేవ కేంద్రం ఫస్ట్

కృష్ణకాలనీ, డిసెంబర్ 31: టీ-వాలెట్ రిజిస్ట్రేషన్‌లలో 6975 రిజిస్ట్రేషన్స్ చేసి రాష్ట్రంలో మొదటి మీసేవ కేంద్రంగా భూపాలపల్లి మీసేవ కేంద్రం ఎంపికైంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని జేఎన్‌టీయూ నెహ్రూ ఆడిటోరియంలో జరిగిన తెలంగాణ యువ నిర్మాణ్ సదస్సు డిజిధాన్ ముగింపు మీసేవ నిర్వాహకుడు బేతోజు హరికృష్ణను ఈఎస్‌డీ కమిషనర్ జీటీ వెంకటేశ్వర్‌రావు ఆదివారం అభినందించారు. ఈ సందర్భంగా హరికృష్ణతో పాటు సీఎస్‌సీ జిల్లా సొసైటీ సభ్యులకు అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, భూగర్భ జల వనరుల కార్పొరేషన్ చైర్మన్ వి.ప్రకాష్, యూఐఐసీ డైరెక్టర్ సీహెచ్.వెంకటరామరెడ్డి, భూపాలపల్లి ఈడీఎం పి.శ్రీకాంత్, టీఐటీఏ సందీప్, సీఎస్‌సీ సొసైటీ సభ్యులు శ్రీనివాస్, మారెళ్ల వెంకటేశ్వర్లు, మహేందర్, మార్క రాజు, సందాన్ పాల్గొన్నారు.

'సూపర్ వైజర్ పోస్టు లోకో పైలెట్‌లకే ఇవ్వాలి'



నిరసనలో పాల్గొన్న లోకో పైలెట్‌లు

కాజీపేట, డిసెంబర్ 31: రన్నింగ్ సూపర్‌వైజర్ పోస్టు లోకో పైలెట్‌లకే ఇవ్వాలని ఎంప్లాయీస్ సంఘ్ హెడ్‌క్వార్టర్స్ బ్రాంచ్ సెక్రటరీ అగ్గిరవిందర్ డిమాండ్ చేశారు. కాజీపేట క్రూ లాబీ వద్ద దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ ఆధ్వర్యంలో ఆదివారం లోకో పైలెట్‌లు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో అగ్గి రవిందర్, సెంట్రల్ వర్కింగ్ కమిటీ మెంబర్ ఐఎస్‌ఆర్ మూర్తి పాల్గొని మాట్లాడారు.
స్పాడ్ కేసులన్నీ ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. ఏఎల్‌పీ టూల్‌కిట్‌ను రద్దు చెయ్యాలని, కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చెయ్యాలని, కిలోమీటర్‌లకు రేట్‌ను 1980 ఫార్ములా ప్రకారం పెంచి ఇవ్వాలని లేకుంటే రాబోయే రోజుల్లో పెద్దఎత్తున ఉద్యమిస్తామని అన్నారు. లోకో రన్నింగ్ బ్రాంచ్ చైర్మన్ బి.శ్రీనివాస్, సెక్రటరీ సీహెచ్ మనరళి ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో ఆపరేటింగ్ బ్రాంచ్ చైర్మన్ నరసింరావ్, గోపి, రాజు, రాజ్‌కుమార్, రవి, వివేక్, ఆఫీస్ బేరర్‌లు నారాయణ, కుమారస్వామి ధన్‌రాజ్, తోపాటు 150 మంది లోకో పైలెట్‌లు పాల్గొన్నారు.

విద్యాలయాలను దేవాలయాలుగా భావించాలి

- విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి
- పల్లెల అభివృద్ధి కోసమే ప్రగతినిద్ర
- స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి



భూపాలపల్లి మైనారిటీ హాస్టల్‌లో భోజనం చేస్తున్న స్పీకర్

భూపాలపల్లిటౌన్, డిసెంబర్ 31: విద్యాలయాలను దేవాలయాలుగా భావించి విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి సూచించారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద టపాకాయలు పేల్చి టీఆర్‌ఎస్ నాయకులు సంబరాలు జరిపారు. అనంతరం మైనారిటీ గురుకుల పాఠశాల వద్దకు ర్యాలీగా వెళుతూ పలువురు వ్యాపారులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం భూపాలపల్లి పట్టణంలోని మైనారిటీ గురుకుల పాఠశాలలో ఆయన హాస్టల్ నిద్ర చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ గతంలో 70రోజులు భూపాలపల్లి నియోజకవర్గంలో పల్లెనిద్ర కార్యక్రమం చేసిన సమయంలో అనేక సమస్యలు తమ దృష్టికి వచ్చాయని తెలిపారు. ఈ క్రమంలో తాను ఎమ్మెల్యేగా గెలుపొందాక అనేక నిధులు తీసుకువచ్చి అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల్లో స్ఫూర్తి నింపడమే కాకుండా వారి సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు హాస్టల్ నిద్ర చేపట్టినట్లు స్పష్టం చేశారు.

కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ బండారి సంపూర్ణరవి, వైస్ చైర్మన్ ఎరుకల గణపతి, ఐసీడీఎస్ ఆర్గనైజర్ భారతమ్మ, టీఆర్‌ఎస్ నాయకులు మందల రవీందర్‌రెడ్డి, మేకల సంపత్, సాంబమూర్తి పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధిలో అంగన్‌వాడీలు పునరంకితం కావాలి

మంజూర్‌నగర్: అంగన్‌వాడీలు రాష్ట్ర అభివృద్ధిలో పునరంకితం కావాలని స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. మంజూర్‌నగర్‌లోని ఏఎస్సార్ గార్డెన్‌లో ఆదివారం జిల్లా అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ విస్తృతస్థాయి సమావేశం జిల్లా అధ్యక్షురాలు రేగూరి సరోజన అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి, శిశు సంక్షేమ శాఖ ఆర్గనైజర్ చింతల భారతిరెడ్డి హాజరయ్యారు. అనంతరం అసోసియేషన్ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. నూతన సంవత్సర కేకు కట్ చేశారు. కార్యక్రమంలో డీడబ్ల్యూవో చెన్నయ్య, ఎంపీపీ కళ్లెపు రఘుపతిరావు, జడ్పీటీసీ మీరాబాయి, రాష్ట్ర అధ్యక్షురాలు భిక్షమమ్మ తదితరులు పాల్గొన్నారు.

సర్కారు విద్యపై సవతి తల్లిప్రేమ

- రేషనలైజేషన్ పక్రియను ఉపసంహరించుకోవాలి
- సీపీఎస్ రద్దుకు ప్రభుత్వంపై ఒత్తిడి
- పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పులి సరోత్తంరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న పులి సరోత్తంరెడ్డి

నర్సింహులపేట, డిసెంబర్ 31(మహబూబాబాద్ జిల్లా): ప్రభుత్వ విద్యారంగంపై కేసీఆర్ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపుతోందని తెలంగాణ పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పులి సరోత్తంరెడ్డి అన్నారు. ఆదివారం నర్సింహులపేట మండల కేంద్రంలో సంఘం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. విద్యార్థుల సంఖ్యా పరంగా చూడకుండా ఉపాధ్యాయులను టార్గెట్ చేసి తెరచాటున చేసే రేషనలైజేషన్ పక్రియను తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో కేజీ ఆంగ్ల విద్యాభ్యాసాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడిని తెచ్చి 2018లో సీపీఎస్ విదానంను రద్దు చేసి తీరుతామన్నారు. రాష్ట్రపతి ఉత్తర్వుల అమలులో భాగంగా ఉపాధ్యాయుల్లో పదోన్నతులు, బదిలీల అమలుకు ప్రభుత్వం కృషి చేయాలన్నారు. 11వ పీఆర్‌సీని సకాలంలో అమలు చేసి హెల్త్ కార్డులపై ఎలాంటి ఆంక్షలు లేకుండా కార్పొరేట్ వైద్యశాలల్లో చికిత్స అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.సతీష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బద్రి నారాయణ, ఉపేందర్‌రెడ్డి, ఎర్ర పూర్ణచందర్, గోపాల్, ఎ. నాగిరెడ్డి, ఎంఈవో కె.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న బిల్ట్ కార్మికుల దీక్షలు



కార్మికులతో సంఘీభావంగా కూర్చున్న వర్తకులు

మంగపేట, డిసెంబర్ 31(జయశంకర్ జిల్లా) : మండలంలోని కమలాపురంలో గల బిల్ట్ కర్మాగారంలో పని చేస్తున్న రెగ్యులర్ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం 23వ రోజుకు చేరుకున్నాయి. ఈదీక్షలో మండల వర్తక సంఘం నాయకులు మద్దతుగా పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా వర్తకులు వంటలు చేసి కార్మికులకు భోజనం వడ్డించారు. ఈదీక్షలో కార్మికులతోపాటు మండల వర్తక సంఘం అధ్యక్షుడు కొమరగిరి కేశవరావు, ఉపాధ్యక్షుడు సిద్దంశెట్టి వెంకటేశ్వర్లు, గఫార్‌ఖాన్, వెంకటేశ్వర్లు, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

చర్చలకు రావాలని జేసీఎల్ సర్క్యూలర్ జారీ

హైదరాబాద్‌లోని డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి చాంబర్‌లో జనవరి 1న సాయంత్రం 4 గంటలకు కార్మికశాఖ, అధికారులతో చర్చలు నిర్వహించడం జరుగుతుందని జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ వరంగల్ జోన్ అధికారి (జేసీఎల్) కె.భాగ్యానాయక్ పేరిట ఆదివారం సర్క్యూలర్ జారీ అయింది. ఈ చర్చలలో కార్మికులకు పెండింగ్‌లో ఉన్న 32 నెలల వేతనాలు, బిల్ట్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ, కార్మికులకు ఉద్యోగ భద్రత వంటి ప్రధానమైన అంశాలను చర్చించడం జరుగుతుంది. కాగా, ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరికి ముఖ్యమైన పని ఉండడం వల్ల చర్చల సమావేశం జనవరి 2కు వాయిదా పడింది.

టేకులపల్లి ఎన్‌కౌంటర్ పచ్చి బూటకం

- 302సెక్షన్ పెట్టి సీబీసీఐడీతో విచారణ జరపాలి
- మానవ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బాదావత్ రాజు



గణేష్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న బాదావత్ రాజు

గంగారం, డిసెంబరు 31(మహబూబాబాద్ జిల్లా) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం మిడిమడుగు వద్ద ఇటీవల జరిగిన ఎన్‌కౌంటర్ పచ్చి బూటకమని మానవహక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బాదావత్ రాజు ఆరోపించారు. గంగారం మండలం కోమట్లగూడ పంచాయతీ పరిధిలోని పెద్దెల్లాపురం గ్రామంలో ఆదివారం సీపీఐ బాట రెండు జిల్లాల కార్యదర్శి బోయిన ఓంప్రకాష్ అలియాస్ గణేష్ కుటుంబాన్ని పరామర్శించి వివరాలు సేకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ఇది రాష్ట్రంలో భారీ ఎన్‌కౌంటరన్నారు. ఒక్క తూటా పడకుండా ఎన్‌కౌంటర్ ఎలా చేశారని ప్రశ్నించారు. దొరికిన వారిని పట్టుకుని తీవ్ర చిత్రహింసలు పెట్టి బ్లేడ్‌లతో కోసి, కాళ్లు చేతులు కట్టేసి యాసిడ్ పోసి మృతి చెందిన తర్వాత ఎన్‌కౌంటర్ కథ అల్లారన్నారు. ఎన్‌కౌంటర్ తర్వాత పోస్ట్‌మార్టం సీసీ కెమెరాల నిఘాలో చేయాల్సి ఉండగా వారి ఇష్టానుసారంగా పోస్ట్‌మార్టం చేశారన్నారు. ఇది పోలీస్ రాజకీయ హత్యేనని దీన్ని సీబీసీఐడికి అప్పగించి ఇందుకు బాధ్యులైన వారిపై 302 సెక్షన్‌కింద కేసునమోదుచేసి విచారణ జరపాలన్నారు. ముఖ్యమత్రి కేసీఆర్ బూటకపు హత్యలతో బంగారు తెలంగాణ ఎలా సాధిస్తారన్నారు. ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన వారి కుటుంబాలను ప్రభుత్వమే ఆదుకోవాలన్నారు. సమావేశంలో మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు హరికృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటనారాయణ, పొనకల రమేష్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

[redacted] వార్తలు



మహేశ్వరిని అభినందిస్తున్న క్రీడల శాఖామంత్రి పద్మారావుగౌడ్

మహిళా కబడ్డీ
రాష్ట్ర కెప్టెన్‌గా మహేశ్వరి

చెన్నారావుపేట డిసెంబర్ 31: మండలంలోని అక్కల్‌చెడ గ్రామానికి చెందిన కబడ్డీ క్రీడాకారిణి కొత్త మహేశ్వరి రాష్ట్ర మహిళా కబడ్డీ జట్టు కెప్టెన్‌గా ఎంపికైయింది. గ్రామానికి చెందిన వినోద-ఎల్లయ్యల కూతురు మహేశ్వరి గచ్చిబౌలి స్టేడియంలో ఆదివారం నుంచి జనవరి5వ తేదీ వరకు జరిగే 65వ సీనియర్ నేషనల్ కబడ్డీ చాంపియన్ షిప్ పోటీలలో పాల్గొని ఆడనున్నది. ఈ సందర్భంగా ఆమెను క్రీడల శాఖామంత్రి పద్మారావుగౌడ్ అభినందించారు.



దగ్ధమవుతున్న నర్సయ్య ఇల్లు

నిప్పంటుకొని ఇల్లు దగ్ధం

ఆత్మకూరు, డిసెంబరు31: ప్రమాదవశాత్తు ఇంటికి నిప్పంటుకొని ఇంట్లో ఉన్న 7తులాల బంగారం, 20 తులాల వెండి ఆభరణాలు, నగదు అగ్నికి ఆహుతి అయిన సంఘటన మండలం లోని అక్కంపేట గ్రామంలో ఆదివారం రాత్రి జరిగింది. బాధితుడు రేగుల నర్సయ్య కథనం ప్రకారం.. రాత్రి భోజనం అనంతరం నిద్రిస్తుండగా ఒకే సారి మంటలు లేవడంతో కుటుంబ సభ్యులతో కలిసి బయటకు పరుగు తీశామన్నారు. చుట్టుపక్కల వారు వచ్చి మంటలు ఆర్పే ప్రయత్నం చేసినా అదుపులోనికి రాలేదన్నారు. ఫైరింజన్ ఫోన్‌చేసిన సకాలంలో రాలేదన్నారు. ఇంట్లోని బట్టలు, బంగారు, వెండి ఆభరణాలు, నగదు మొత్తం అగ్నిలో కాలిబూడిదయిన్నట్లు రోదిస్తూ తెలిపారు. కట్టుబట్టలతో బజారున పడ్డామని కన్నీరుమున్నీరుగా విలపించారు.

గుట్కాలు విక్రయిస్తున్న
ఇద్దరిపై కేసు నమోదు

నర్సంపేట టౌన్, డిసెంబర్ 31: పట్టణంలో పాన్‌షాపులకు గుట్కాలను సరఫరా చేస్తున్న ఇద్దరు మహిళలపై ఆదివారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై కుమారస్వామి తెలిపారు. పర్యాలకు చెందిన ఎండి. జాక్య తన సోదరి ఎండి. సఫియాతో కలిసి నర్సంపేటలో అక్రమంగా గుట్కాలను విక్రయిస్తుండగా సమాచారం అందుకొని ఇద్దరు మహిళలను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 700 రూపాయల విలువైన గుట్కాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

నేటి నుంచి గురుకులాల్లో కొత్త మెనూ



మెనూ వివరాల పట్టిక

భూపాలపల్లి టౌన్, డిసెంబర్ 31 : ప్రభుత్వ విద్యావిధానంపై రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. కార్పొరేట్ హాస్టళ్లకు దీటుగా మంచి విద్యాబోధన చేయడమే కాకుండా. మంచి భోజనం కూడా పెట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. ఇందులో భాగంగానే నూతన సంవత్సరం మొదటి రోజు నుంచి వాటిని ప్రారంభించేందుకు సంకల్పం చేసుకుంది. ఈ క్రమంలో నేటి నుంచి ప్రభుత్వ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో,



మోడల్ స్కూల్స్, ఇతర గురుకులాల్లో నూతన మెనూను ప్రారంభించనున్నారు. గతంలో మాదిరిగా కాకుండా ప్రస్తుతం మెరుగ్గా భోజనం అందించడానికి నెలకు 5సార్లు చికెన్‌తో, రెండు సార్లు మటన్‌తో, ప్రతీరోజు నెయ్యితోపాటు గ్రుడ్లు పెట్టనున్నారు. దీంతో ఆయా హాస్టళ్లలో విద్యనభ్యసిస్తున్న 15,700మంది విద్యార్థులకు లబ్ధి చేకూరనుంది.

జిల్లాలోని హాస్టళ్ల వివరాలు ఇవే..

జిల్లాలో 9మోడల్ స్కూల్స్ ఉండగా 6వేల మంది విద్యార్థులు ఉన్నారు. అలాగే 36ఆశ్రమ గురుకుల పాఠశాలలు ఉండగా.. 5వేల మంది విద్యార్థులున్నారు. ఒక సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో 500మంది, ఒక మహాత్మా జ్యోతిరావు పూలే హాస్టల్‌లో 200మంది, 20కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల్లో 4వేల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వీరికి నేటి నుంచి నూతన సంవత్సరం సందర్భంగా మెనూలో మార్పులు చేశారు. ఇప్పటికే ఆయా హాస్టళ్లలో ట్రంక్ బాక్స్‌లు, ప్లేట్లు, గ్లాసులు, బట్టలు, వంట సామగ్రి, బెడ్‌షీట్లు, కార్పెట్స్, చెప్పులు, కాస్మోటిక్స్ తదితరవి ఇవ్వగా సీసీ కెమెరాల ఏర్పాటు, డిజిటల్ క్లాసులు, కంప్యూటర్ విద్యతో ఆయా హాస్టళ్లలోని విద్యార్థుల సంఖ్య భారీగా పెరగనుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయంలో తల్లిదండ్రులు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నేటి నుంచి అమలయ్యే మెనూ...

గతంలో నెలకు మూడుసార్లు మాత్రమే హాస్టళ్లలో చికెన్‌తో భోజనం అందించేవారు. కానీ, సోమవారం నుంచి 5సార్లు చికెన్‌తో పెట్టనున్నారు. ఇందులో 1, 2, 5వ ఆదివారాల్లో మధ్యాహ్నం-2, 4వ బుధవారాల్లో (రాత్రి) చికెన్ భోజనం, నెలలో 2, 4ఆదివారాల్లో మధ్యాహ్నం మటన్ భోజనం పెట్టనున్నారు. వారంలో 6రోజులు (బుధవారం మినహా) అరటిపండు, లేదా సీజనల్ పండ్లు అందించనున్నారు. శనివారం సాయంత్రం గులాబ్‌జామ్, సేమ్యా, రవ్వకేసరి, ఫ్రూట్‌సలాడ్ ఇస్తారు. ప్రతి రోజు ఉదయం బూస్ట్, బోర్న్‌వీటా, హార్లిక్స్, రాగిమాల్ట్ వంటి వాటిలో ఏదో ఒకటి నెలకు 22రోజులు అందించనున్నారు. మధ్యాహ్నం భోజనంలో వివిధ రకాల కూరగాయలు, పప్పుతోపాటు పెరుగు, నెయ్యి, రసం తప్పనిసరిగా అందించేటకు ప్రణాళిక రూపొందించినట్లు సంబంధిత అధికారులు పేర్కొన్నారు. అలాగే ప్రతి రోజు సాయంత్రంఉడికించిన బటానీ, పెసర, అలుకులు, మిక్చర్, స్వీట్‌కార్న్, పల్లిపట్టి, నువ్వులపట్టీతో పాటు స్నాక్స్, టీ ఇవ్వాల్సి ఉంటుంది.

కార్పొరేట్ హాస్టళ్లకు ధీటుగా భోజన సౌకర్యం
జిల్లాలో లబ్ధిపొందనున్న 15,700మంది విద్యార్థులు

అవినీతికి తావులేకుండా..

హాస్టళ్లలో ఎటువంటి అవినీతికి తావులేకుండా నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన భోజనం అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం భవిష్యత్ ప్రణాళికను రూపొందించింది. ఇందులో భాగంగా హాస్టళ్లలో బయోమెట్రిక్ విధానాన్ని ఏర్పాటు చేయడం, ప్రత్యేక భవనాలతో పాటు వేడినీటిని అందించడానికిగాను వాటర్ హీటర్లను ఏర్పాటు చేయుటకుగాను ఇటీవల సీఎం కేసీఆర్ విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరితో చర్చించి ఆదేశాలు జారీ చేయడం గమనార్హం.

విద్యుదాఘాతంతో రైతు మృతి

రాయపర్తి, డిసెంబర్ 31 : మండలంలోని పోతురెడ్డిపల్లిలో విద్యుదాఘాతంతో ఆదివారం రైతు మృతిచెందాడు. ఎస్సై సజ్జనపు శ్రీధర్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన మందపురి శ్రీనివాస్ గౌడ్(38) ఉదయం వ్యవసాయ బావి వద్ద ఉన్న తాటిచెట్లు ఎక్కేందుకు వెళ్లాడు. ఈ తరుణంలో వరి పంటకు నీరు పెట్టేందుకు గాను మోటారు వేయగా, అది రాకపోవడంతో తన తండ్రి శ్రీనివాస్‌కు విషయం చెప్పి ట్రాన్స్‌ఫార్మర్ బంద్ చేయాలని సూచించాడు. దీంతో శ్రీనివాస్ ట్రాన్స్‌ఫార్మర్ నుంచి విద్యుత్ సరఫరా నిలిపి వేసేందుకు హ్యాండిల్ బ్రేక్‌ను పట్టుకోవడంతో విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు హుటాహుటిన వ్యవసాయ బావి వద్దకు చేరుకుని రోదించారు. భార్య ఫిర్యాదు మేరకు రాయపర్తి పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం పూర్తయిన తర్వాత మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అందించారు. మృతునికి భార్య యాకాంత, కుమారుడు, కూతురు, ఉన్నట్లు ఎస్సై తెలిపారు.

పోతురెడ్డిపల్లిలో విషాదం...

మందపురి శ్రీనివాస్‌గౌడ్ విద్యుదాఘాతంతో మృతిచెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. శ్రీనివాస్ అయ్యప్ప మాలధారుడిగా ఉండడం, తనతో పాటు తన కుమారుడు, తన సోదరుడు సైతం అయ్యప్ప మాలలోనే ఉన్నారు. అదేవిధంగా తండ్రి మందపురి ఉప్పలయ్య కళ్ల ముందే కుమారుడు విలవిలలాడి చనిపోయాడని చెపుతుండడంతో అందరు కంటనీరు పెట్టుకున్నారు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఇలాంటి ఘటనలు రాయపర్తి మండలంలో జరుగుతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు.. గౌడ సంఘం అధ్యక్షుడు రంగు కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో శ్రీనివాస్ గౌడ్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. విషయం తెలుసుకున్న సంఘం సభ్యులు వెంటనే ఆసుపత్రికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు.



శ్రీనివాస్‌గౌడ్ ఫైల్

బావిలో పడి రైతు మృతి

ఆత్మకూరు, డిసెంబరు 31 : వ్యవసాయ బావి వద్ద కరెంట్ మోటారుకు నీరు పోస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడి రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని పెద్దాపురం గ్రామంలో జరిగింది. గ్రామస్థుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కక్కెర్ల రాజయ్యగౌడ్(55) రోజు వారి మాదిరిగానే ఆదివారం వ్యవసాయబావి వద్దకు వెళ్లి వస్తానని ఉదయం ఇంట్లో చెప్పి మధ్యాహ్నం వరకు రాలేదు.దీంతో కుటుంబ సభ్యులు బావి వద్ద చూడగా బావిలో శవమై కనిపించాడు. లక్ష్మీదేవిపల్లెటూరు గ్రామంలోకి పరుగు తీశారు. గ్రామస్థులు వచ్చి మృతదేహాన్ని బావిలో నుంచి బయట తీశారు. మృతుడు గతంలో పెట్టినపెట్టుబడులు రాకపోవడంతో తనకున్న వ్యవసాయ భూమితోపాటు కౌలుకు మరో నాలుగు ఎకరాలు తీసుకొని పత్తిసాగు చేస్తున్నారు. ఈసంవత్సరం కూడా ఆశించిన దిగుబడులు రాలేదని గ్రామస్థులు తెలిపారు. మృతుడి భార్య సుగుణ ఫిర్యాదు మేరకు ఎస్సై రాజులక్ష్మి పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడి కుటుంబాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కమలాపురం రమేష్ పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు.

చోరీకి గురైన బైక్ ప్రత్యక్షం

పరకాల, డిసెంబరు 31: పట్టణంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పుటేజీ పుణ్యమా అంటూ దొంగలించిన బైక్ తిరిగి ప్రత్యక్షమైంది. ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి కథనం ప్రకారం.. పట్టణంలోని శ్రీరాంఫైనాన్స్‌లో మేనేజర్‌గా పనిచేస్తున్న రవికుమార్ తన ద్విచక్రవాహనాన్ని అంబేద్కర్ సెంటర్ వద్ద పార్కింగ్ చేసి పని నిమిత్తం వెళ్లిపోయాడు. ఇది గమనించిన ఓదొంగ ద్విచక్రవాహనం హ్యాండిల్ లాక్ విరగ్గొట్టి వాహనాన్ని దొంగిలించాడు. ఈవిషయంపై స్థానిక బాధితుడు ఫిర్యాదు చేయగా ఆ ఏరియాకు సంబంధించి సీసీ పుటేజీలను పరిశీలించగా ద్విచక్రవాహనం దొంగిలించే వీడియోలు కనిపించాయి. దానిపై పోలీసులు అప్రమత్తమై వెతకడం మొదలు పెట్టారు. విషయం తెలుసుకున్న దొంగ తిరిగి బండిని ఎక్కడ దొంగిలించాడో అక్కడ యథావిధిగా పెట్టి వెళ్లిపోయాడు. సీసీ పుటేజీలతో దొంగతనాలు తగ్గుతున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

[redacted] వార్తలు



టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మృతి

» పలువురి నేతల మృతి

ఆత్మకూరు, డిసెంబర్ 31: ఆత్మకూరు మండలం చౌళ్లపల్లి గ్రామానికి చెందిన టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పూజారి సుదర్శన్‌గౌడ్ (55) అనారోగ్యంతో ఆదివారం తన నివాసంలో మృతి చెందారు. తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో , రాష్ట్ర గిడ్డంగుల శాఖ డైరెక్టర్‌గా, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా పని చేసి అనంతరం పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డితో చొరవతో టీఆర్ఎస్‌లో చేరారు.అప్పటి నుంచి టీఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేశారు.కొంత కాలంగా అనారోగ్యానికి గురికా వడంతో ఆస్పత్రిలో చికిత్స చేయించుకుని ఇంటో విశ్రాంతి తీసుకుంటూ ఆదివారం ఉదయం గుండెపోటు రావడంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, అల్లంబాల్‌రెడ్డి, ఏనుమా ముల మార్కెట్ చైర్మన్ కొంపెల్లి ధర్మరాజు, ఎంపీపీ గోపు మల్లికార్జున్, వైస్ ఎంపీపీ జనగాం శ్రీలత రాజు గౌడ్‌లు భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యు లను ఓదార్చి అండగా ఉంటామన్నారు.



ఆవిర్భావ కేక్‌ను కట్ చేస్తున్న సభ్యులు

మహిళా పొదుపు సంఘం ఆవిర్భావ సంబురాలు

నర్సంపేట టౌన్, డిసెంబర్ 31 : నర్సంపేట నగర పంచాయతి పరిధిలోని ద్వారకపేట గ్రామంలోని నర్మద మహిళా పొదుపు సంఘం 22వ ఆవిర్భావ దినోత్సవ సంబురాలను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షురాలు ఎ.సుధ కేక్‌ను కట్ చేశారు. కా ర్యక్రమంలో సంఘం సభ్యులుపాల్గొన్నారు.

'ఏఐఏఎఫ్‌డీవై సభను విజయవంతం చేయాలి'

గీసుగొండ, డిసెంబర్ 31:జనవరి 7న గీసుగొండలో జరిగే ఏఐడీఎఫ్ఐ మహసభలను విజయ వంతం చేయాలని ఆ సంఘం జిల్లా నాయకుడు కందికొండ కుమారస్వామి తెలిపారు. మహాసభల కరపత్రాన్ని గంగదేవిపల్లిలో ఆయన ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ఇస్మాయిల్, సుల్తాన్, సారయ్య, రాజ్‌కుమార్, రాజేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పైసలున్నా పనుల్లేవ్..

» కూరగాయల మార్కెట్ కోసం సీఎం రూ.1.50కోట్లు మంజూరు » 19నెలలైనా పరకాలలో ప్రారంభంకాని పనులు

పరకాల

అన్ని ఉన్నా అల్లుడి నోట్లో సుడి అన్నచందంగా పరకాల కూరగాయల మార్కెట్ పరిస్థితి నెలకొంది.మార్కెట్ అభివృద్ధికి సరిపడా ముఖ్యమంత్రికల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సీఎం నిధులను కేటాయించగా ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి శంకుస్థాపన చేశారు. అంతకుమించి ఒరిగిందేమీ లేదు. నగరపంచాయతీ అధికారుల నిర్లక్ష్యం మూలంగా 19నెలలుగా పనులు ప్రారంభానికి నోచుకోవడం లేదు. ఇటీవల నగరపంచాయతీ సర్వసభ్య సమావేశంలో టెండర్‌ను కేటాయించుకొని పనులునిర్వహిస్తున్నట్లు హడావుడి చేశారు. ప్రస్తుతం ఉన్న మార్కెట్‌ను వెల్లంపల్లి రోడ్డు మార్గంలోని డాబ్ బంగ్లా పరిధిలోకి మారుస్తున్నామనికూరగాయల వ్యాపారస్తులు తమ దుకాణాలను ఖాళీ చేయాలని నగరపంచాయతీ సిబ్బంది దుకాణాలను తొలగించాలని హడావిడి చేశారు. మార్కెట్ ఆవరణలో గతంలోనిర్మించిన నాలుగు షెడ్లను జేసీబీతో కూల్చివేశారు. ఇప్పటికీ బాగానే ఉన్నా మళ్లీనెల రోజులుగా పనుల ధ్యాసే లేదు. దేవుడు కరుణించినా పూజారి అడ్డుపడ్డట్లుగా సీఎం స్పెషల్ ఫండ్ ఇచ్చి పనులు చేసుకోమంటే ఆ పనులను అధికారులు బిజీగా ఉన్నారంటూ 19నెలలుగా ప్రారంభం కూడా చేయలేదు.



పరకాల కూరగాయల మార్కెట్

మార్కెట్‌కు రూ.1.50కోట్లు..

గతేడాది ముఖ్యమంత్రి వరంగల్‌లో పర్యటించిన క్రమంలో పరకాల ప్రజాప్రతినిధులు, ప్రజలు పరకాలకు అభివృద్ధి పనులకోసం నిధులు కేటాయించాలని కోరారు. దీనికి స్పందించిన సీఎం రూ.1.50కోట్లు, కూరగాయల మార్కెట్ నిర్మాణంతోపాటు మరికొన్ని నిధులను కావాలని కోరారు. నిధులను మంజూరు చేయడంతో 2016 జూన్ 1న ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి పనులకు శంకుస్థాపన చేశారు. సంబంధిత అధికారులు టెండర్లకు పిలిచి పనులు ప్రారంభించాల్సి ఉంది. కానీ అప్పటి నుండి నగరపంచాయతీ అధికారులు స్పందించలేదు.

ఇటీవల హడావుడి

అధికారపార్టీకి చెందిన నాయకులు, అధికారులు టెండర్ దక్కించుకొని పనులను ప్రారంభించినట్లు 15రోజుల క్రితం హడావిడి చేశారు. తాత్కాలిక మార్కెట్‌ను వేరేకాడ ఏర్పాటు చేస్తున్నామని అభివృద్ధి చేసేవరకు మార్కెట్‌ను వ్యాపారస్తులు ఖాళీ చేయాలని పేర్కొన్నారు. కానీ, మార్కెట్‌ను టెండర్ పాడుకున్న నిర్వాహకులు తమకు మరోమూడు నెలలు గడువుందని మార్కెట్‌ను మధ్యలో ఎత్తివేయడం మూలంగా మేమునష్టపోతామని గడువు వరకు మార్కెట్‌నుకొనసాగించాలని డిమాండ్ చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

సమస్యను పరిష్కరిస్తాం..
నగరపంచాయతీ కమిషనర్ జోనా

చిన్నచిన్న సమస్యలు వచ్చి పనులు ఆగిన మాట వాస్తవమే. ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాం. రెండు మూడు రోజుల్లో స్థానిక ఎమ్మెల్యేతో టెండర్ నిర్వాహకులతో మాట్లాడించి అన్ని వసతులతో డాబ్‌బంగ్లా సమీపంలో కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేసి మార్కెట్‌ను అభివృద్ధి చేస్తాం.

జీవనోపాధి కల్పిస్తున్న ప్రభుత్వం

» పరకాల ఎక్సైజ్ సీఐ జననాథరావు

పరకాల, డిసెంబర్ 31:గుడుంబా విక్రయాలు మానేసి ఆర్థికంగా వెనకబడినవారికి ప్రభుత్వం రూ. 2లక్షలు అందిస్తూ జీవనోపాధి కల్పిస్తుందని పరకాల ఎక్సైజ్ సీఐ జగన్నాథరావు అన్నారు. ఆదివారం స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పరకాల ఎక్సైజ్ పరిధిలోని శాయంపేట, దామెర, ఆత్మకూర్, గీసుకొండ మండలాల్లో ఏడాది కాలంలో 230కేసులు నమోదు చేస్తూ 209మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. అందులో గుడుంబాలో 112కేసులు, బెల్టుషాపులు 96, బెల్లం రవాణా కేసులో 12 మంది, గంజాయి సాగులో ముగ్గురిని మొత్తం 308మందిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా 110మందిని ముందస్తు



బైండోవర్ చేశామని పేర్కొన్నారు. 601లీటర్ల గుడుంబాను, 680కిలోల బెల్లం, 183 ఫుల్‌బాటిల్స్, 301 ఆఫ్ బాటిల్స్, 1080క్వార్టర్లు, 1002బీర్లు మద్యాన్ని స్వాధీనపర్చుకున్నట్లు పేర్కొన్నారు. 10030లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు, 180 గంజాయి మొక్కలు ధ్వంసం చేసినట్లు తెలిపారు. 22 బ్రాండీ షాపులకు గాను రూ. 315అప్లికేషన్లతో 3.15కోట్ల ఆదాయం ప్రభుత్వానికి వచ్చిందని వివరించారు. అదేవిధంగా లైసెన్స్ రుసుం కింద రూ. 11.95కోట్లు, రెండు బార్ల ఏర్పాటుతో 80లక్షలు మొత్తంగా రూ.15.95కోట్లు వచ్చాయని అన్నారు. తహసీల్దార్ ఎదుట బైండోవర్ అయిన వ్యక్తులు తిరిగి నేరం చేయడంతో అపరాధ రుసుంగా ఆరుగురి నుంచి రూ. 1.17లక్షలు వసూలు చేశామన్నారు. గుడుంబా విక్రయాలు మానేసి ఆర్థికంగా వెనకబడిన 37మందికి రూ. 2లక్షల చొప్పున 12ఆటోలు, 15 గొర్రెల యూనిట్లు, 10 బర్రెల యూనిట్లు ఇప్పించినట్లు ఎక్సైజ్ సీఐ జగన్నాథరావు తెలిపారు. 2018లో ప్రజలకు మరింత సేవలను అందిస్తామని దానికి సహాయ సహకారాలు ఉండాలని అన్నారు. ఆయనతో పాటు పలువురు ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.



'కాకతీయ'లో ఆకట్టుకున్న 2018

నర్సంపేట టౌన్, డిసెంబర్ 31 : నర్సంపేట పట్టణంలోని కాకతీయ గ్రాడ్యుయేట్స్ జూనియర్ కళాశాలలో ఆదివారం నూతన సంవత్సరానికి ఘనంగా ఆహ్వానం పలికారు. కాలేజీ ఆవరణలో ఈ సందర్భంగా వెల్‌కమ్-2018 ఆకారంలో కూర్చొని సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ గోగుల ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వీరమల్ల మాధవరెడ్డి, ఏవో వీరారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి నుంచి 24గంటల కరెంటు



భూపాలపల్లి టౌన్, డిసెంబర్ 31 : నేటి నుంచి 24గంటల కరెంటు జిల్లాలో అమలులోకి రానుంది. ఈ మేరకు విద్యుత్ శాఖాధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయాలు కలుగకుండా ఉండాలని లక్ష్యంతో జంగేడులోని సబ్‌స్టేషన్‌లో రూ.50లక్షలతో పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. దీంతో జిల్లాలోని అన్ని మండలాలకు సోమవారం నుంచి 24గంటల విద్యుత్ సరఫరా అందించడం సులభతరమవుతుందని సంబంధిత అధికారులు తెలిపారు.

రూ.50లక్షలతో ఫవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

ఆనందంలో రైతులు

53,487మంది రైతులకు మేలు..

జిల్లాలోని 14,908మంది రైతులకు, 1,42,721మంది విద్యుత్ వినియోగదారులకు ప్రయోజనం చేకూరుతుందని విద్యుత్ శాఖాధికారులు చెబుతున్నారు. వీరితోపాటు దీన్‌దయాల్ కింద ఇచ్చిన 11వేల కనెక్షన్‌దారులకు, సౌభాగ్య పథకం ద్వారా ఇచ్చిన 5వేల కనెక్షన్‌దారులకు, 986 పరిశ్రమలకు, 9,434 వాణిజ్య వ్యాపార రంగాల వారికి ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. వీటికి నితంతరం విద్యుత్ అందించడానికిగాను 14,908 విద్యుత్ కేంద్రాలు, 67 సబ్‌స్టేషన్లు ఉన్నాయని అధికారులు తెలిపారు.

నిరంతర విద్యుత్‌కు ఇబ్బందిలేదు..

● టీఎస్ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ నరేష్, భూపాలపల్లి

నిరంతర విద్యుత్‌ను అందించడానికి అన్ని ఏర్పాట్లు చేశాం. విద్యుత్ అంతరాయా లు లేకుండా ఉండేందుకు గాను పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశాం. అలాగే ఆటోమెటిక్ స్టాటర్లను రైతులు స్వయంగా తొలగించాలి. 24గంటల విద్యుత్ అందించడానికి ప్రజాప్రతినిధులు, రైతులు సహకరించాలి.

ఆంధ్రజ్యోతి
సాగుబాట
వరంగల్ రూరల్
సోమవారం
1 జనవరి 2018

సకాలంలో వర్షాలు కురవక.. బోర్లు వేసినా పడక.. సమీపంలో సాగునీటి వనరులు లేక అరిగోసపడుతున్న అన్నదాతలకు ప్రత్యామ్నాయం చూపుతోంది.. పంటకు జీవంపోసేందుకు బకెట్లలో నీళ్లు తెచ్చి పోయాల్సిన దుస్థితిని చవిచూసిన రైతన్నలకు ఎడారిలో ఒయాసిస్‌లా ఎదురైంది సుబాబుల్ సాగు! అతి తక్కువ నీటివసతితో.. ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొంటూ ఆశాజనక దిగుబడిని అందించే ఆ పంటపై వివరాలివీ..

సుబాబుల్ దిగుబడుల్లు జిగేల్



పర్వతగిరి/రాయపర్తి (వరంగల్ రూరల్ జిల్లా)

సుబాబుల్ సాగుపై రైతులు అమితాసక్తి కనబరుస్తున్నారు. దీంతో వరంగల్ రూరల్ జిల్లా పరిధిలో క్రమేణా సాగువిస్తీర్ణం పెరుగుతోంది. గాలివానలకు, తుఫానులకు సైతం తట్టుకునే ఈ పంటసాగుకు రైతులు మొగ్గుచూపుతున్నారు. పలువురు జిల్లా రైతులు సగటున 3 ఆపై ఎకరాల విస్తీర్ణంలో సుబాబుల్ సాగు చేస్తున్నారు. ఇప్పటిదాకా 6 నుంచి 8 పంటలు తీసినవారూ ఉన్నారు.. ఎకరాకు 25 నుంచి 30 టన్నుల దాకా దిగుబడి కిగానూ.. రూ.1.45 లక్షల దాకా ఆదాయం గడిస్తుండటం గమనార్హం. మన రాష్ట్రంలో మూతపడిన కాగితం పరిశ్రమలను తిరిగి తెరిపించేందుకు సర్కారు చొరవచూపితే సుబాబుల్ సాగుచేస్తున్న రైతులకు మరింత కలిసొస్తుంది. ప్రస్తుతం మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లోని పేపర్ ఇండస్ట్రీలకు జిల్లా నుంచి సుబాబుల్ కలప తరలుతోంది. దూర ప్రాంతాలకు తరలించాల్సి వస్తుండటంతో చార్జీల భారంపడి రైతులకు వచ్చే ఆదాయం తగ్గుతోంది.



తొలి ఏడాది జాగ్రత్తచర్యలు కీలకం..

సుబాబుల్ విత్తనాల్లో సపోటా కలర్ రకం, సాధారణ రకం ఉంటాయి.. ఎకరాకు కేజీ విత్తనం చొప్పున సాలుకు, సాలుకు మధ్య 6 ఫీట్ల దూరంతో విత్తుకోవాలి. ఏడాది పాటు గొర్రెలు, మేకలు మొక్కలను తినకుండా కంచె ఏర్పాటుచేసి, పర్యవేక్షించాలి. ఒక మోతాదులో నీటితడిని అందించాలి. మొక్కలు పెరుగుతున్న కొద్దీ వాటి నుంచి వచ్చే దిగుబడికి భరోసా లభిస్తుంది..

తక్కువ వ్యవధిలోనే పంటచేతికి..

సుబాబుల్ పంట తక్కువ సమయంలోనే చేతికొస్తుంది. మొదటిసారి నాటిన తర్వాత నాలుగేళ్లలోపు పంటను పొందొచ్చు. దాన్ని తొలగించిన అనంతరం మళ్లీ విత్తనాలు, మొక్కలు నాటకుండానే పాతవాటి స్థానంలో కొత్తవి పెరుగుతాయి. రెండోదఫాలో మూడేళ్ల తరువాత పంట చేతికొస్తుంది. ఎకరాకు 30 టన్నుల దాకా దిగుబడిని ఆశించొచ్చు.

ఎన్నెన్నో ఉపయోగాలు..

- సుబాబుల్ చెట్ల ఆకులను గేదెలు, ఆవులకు పశుగ్రాసంగా వేస్తే పాల దిగుబడి పెరుగుతుంది.
- నత్రజని స్థిరీకరణ ద్వారా భూసారం పెంపొందిస్తాయి ఈ వృక్షాలు..

- ప్రత్యామ్నాయ పంటగా సాగుచేసేందుకు రైతుల ఆసక్తి
- ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునే సామర్థ్యం
- క్రమేణా పెరుగుతున్న సాగు విస్తీర్ణం

- సుబాబుల్ విత్తనాలను మార్కెట్‌లో కిలోకు రూ.100 చొప్పున విక్రయించొచ్చు.
- 20 నుంచి 25 సుబాబుల్ చెట్ల నుంచి వచ్చే విత్తనాలు, కర్ర, ఆకులు, విక్రయించగా ఏడాదికి సగటున రూ.లక్ష ఆదాయాన్ని ఆర్జించిపెడతాయి.
- సుబాబుల్ కర్రలో గుజ్జు అధిక శాతంలో ఉంటుంది. కాగితం తయారీ పరిశ్రమలు దీన్ని కొనుగోలు చేస్తుంటాయి..

మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలి



తొమ్మిదిన్నర ఎకరాల్లో సుబాబుల్ సాగుచేశాను. ఇప్పటివరకు 6 పంటలు తీశాను. స్థానికంగా మార్కెటింగ్ సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. రాష్ట్ర ప్రభుత్వం మూతపడిన పేపర్‌మిల్లులు తెరిపిస్తే సుబాబుల్ రైతులకు మంచిరోజులు వస్తాయి. లేదంటే కనీసం కలపను కొనే మార్కెటింగ్ పాయింట్లనైనా నిర్వహించాలి.

- రాయపాటి పెద్దబ్బాయి, గుంటూరుపల్లి, రాయపర్తి

పథకం

పీఎం కృషీ సించాయీ యోజన



'ప్రధానమంత్రి కృషీ సించాయీ యోజన' పథకం ద్వారా రైతులకు సబ్సిడీపై విద్యుత్ మోటార్లను అందిస్తున్నారు. చిన్న, సన్నకారు రైతులకు 50 శాతం రాయితీపై విద్యుత్ మోటార్లను అందిస్తున్నారు. జిల్లాలోని ఎంపికచేసిన గ్రామాల్లో తొలివిడతగా ప్రస్తుతం మోటార్లను అందిస్తున్నారు. టెక్స్‌మో, సీఆర్‌ఐ తదితర మోటార్లను రైతులకు అందిస్తున్నారు. దీంతో బోర్లు ఉన్న రైతులు మోటార్ల కొనుగోలుకు ఇబ్బందులు పడకుండా ఉంటారు. కేంద్రప్రభుత్వ సౌజన్యంతో రాష్ట్రప్రభుత్వం ఈపథకాన్ని అమలుచేస్తోంది.

ఇంటర్వ్యూ

సాగు మెళకువలతో అధిక దిగుబడులు

దుగ్గొండి వ్యవసాయ అధికారి దయాకర్



ప్రశ్న: వరి సాగులో ఎటువంటి మెళకువలు పాటించాలి?

జవాబు: మొదటగా మేలు రకం వంగడాల విత్తనాలు ఎంపిక చేసుకోవాలి. నీరు, ఎరువుల యాజమాన్యం కీలకం. భూసార పరీక్షల ఫలితాలను దృష్టిలో పెట్టుకొని సాగుభూమికి పోషకాలు అందేలా చూడాలి.

ప్ర: ఎరువుల యాజమాన్యం ఎలా ఉండాలి?

జ: నత్రజని ఎరువులను 3 భాగాలుగా విభజించి, పొలంలోని నీరు తీసి బురదపై వేయాలి.. భాస్వరాన్ని ఒకేసారి.. పోటాషియంను రెండు సార్లు వేసుకోవాలి. అమోనియం సల్ఫేట్, కాల్షియం అమోనియం నైట్రేట్ వేసినపుడు 24 గంటల తర్వాత యూరియా వేయాలి.. ఇది వేసిన 36 గంటల తర్వాత నీరుపెట్టాలి. నీరు నిలిచి ఉండగా.. ఎరువులు వేయకూడదు..

ప్ర: అంకుర దశలో వరికి పోషకాలు ఎలా అందుతాయి?

జ : వరి అన్ని దశలలో నత్రజనిని అమోనియా రూపంలో స్వీకరిస్తుంది. ప్రారంభ దశలో అమోనియాతో సమానంగా నైట్రేట్‌ను తీసుకుంటుంది. భాస్వరం ఎరువులను పొదుపు చేయడానికి ఒకవంతు సూపర్ పాస్ఫేట్‌కు ఒక వంతు నల్లరేగడి మట్టి, రెండొంతులు నీటిని కలపాలి.

ప్ర: చలి నుంచి నారును ఎలా కాపాడుకోవాలి?

జ: చలి నుంచి నారును కాపాడుకోవడానికి రాత్రి వేళల్లో నారు మడిలో నీరు నిలువ ఉండకుండా జాగ్రత్తపడాలి.

ప్ర: వరిమొక్కల్లో జింక్ లోపాన్ని అధిగమించాలి?

జ: చలి కాలంలో పోషకాలు మొక్కకు సరిగ్గా అందక జింక్‌లోపంతో ఆకులపై తుప్పుమచ్చలు ఏర్పడుతాయి. వీటి నివారణకు జింక్ సల్ఫేట్ 2 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. కాండం తొలిచే పురుగుబారి నుంచి నారు మడిని కాపాడుకోవడానికి కార్బోఫ్యూరాన్ గుళికలు చల్లాలి.

ప్ర: తెగుళ్ల ఆశించకుండా ఏం చేయాలి?

జ: అగ్గి తెగులు ఆశించకుండ 0.6 గ్రాముల ట్రైసైక్లోజోల్‌ను లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

- దుగ్గొండి


సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్

17న ఆదివాసీ తెగల సమ్మేళనం

• తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్

మహబూబాబాద్ టౌన్, డిసెంబరు 31: మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర ప్రాంగణంలో ఆదివాసీ సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో జనవరి 17న ఆదివాసీ తెగల సమ్మేళానాన్ని నిర్వహిస్తున్నట్లు ఆదివాసీహక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్ తెలిపారు. మహబూబాబాద్‌లో ఆదివారం నిర్వహించిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 13వ శతాబ్దంలో కాకతీయ సామ్రాజ్య వాద పాలకులకు వ్యతిరేకంగా స్వయంపాలన కోసం ప్రత్యేక పాలన కొనసాగిస్తున్న సమ్మక్క, సారలమ్మ, పగిడిద్ద రాజు, గోవిందరాజు, జంపనలు పోరాడి అసువులు బాసారని చెప్పారు. అమరవీరుల పోరాట స్ఫూర్తితో ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలతో సమ్మక్క, సారలమ్మ జాతరను జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఆదివాసీల హక్కుల పరిరక్షణకు ఉద్యమించాలన్నారు. మేడారం జాతర ధర్మకర్తల మండలి కమిటీల్లో ఆదివాసీలకే అవకాశం కల్పించాలని, అలాగే కమిటీలో నుంచి లంబాడాలను తొలగించాలన్నారు. ఆదివాసీ సమ్మేళనంలో భారీగా హాజరై విజయవంతం చేయాలని కోరారు.

❖సినిమాలు❖

వరంగల్ అర్బన్ జిల్లా

వరంగల్

దేవి: ఒక్క క్షణం
ఎస్-2 సినిమాస్: ఒక్క క్షణం, హలో, ఎంసీఏ, టైగర్ జిందా హై, ప్రోజెక్టు జడ్, 2 కంట్రీస్
వెంకట్రామ: ప్రోజెక్టు జడ్
రాధిక: ఎంసీఏ
రామ్: జవాన్
లక్ష్మణ్: 2 కంట్రీస్
జెమిని స్రీన్-1: హలో
జెమిని స్రీన్-2: టైగర్ జిందా హై

హన్మకొండ

అమృత : ఒక్క క్షణం
అశోక : ఎంసీఏ
శ్రీ విజయ : హలో
శ్రీదేవి మాల్: ఎంసీఏ, ప్రోజెక్టు జడ్
శ్రీదేవి మాల్: హలో, ఒక్క క్షణం, 2 కంట్రీస్
శ్రీదేవి మాల్: టైగర్ జిందా హై

కాజీపేట

భవాని: హలో
శాంభవి: ఎంసీఏ

● పరకాల

జయ డీలక్స్ : ఎంసీఏ మిడిక్లాస్ అబ్బాయి
కాకతీయ : 2 కంట్రీస్
నటరాజ్ :

● నర్సంపేట

రాంరాజ్ : 2 కంట్రీస్
జయశ్రీ : ఎంసీఏ మిడిక్లాస్ అబ్బాయి
అరవింద : హలో

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1, 2, 3

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రముఖుల సహకారంతో విద్యా సంస్థలతో పనులు పూర్తి చేస్తారు. ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు, బోధనారంగానికి చెందిన వారికి ప్రోత్సాహకరం. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): విద్య, ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. వ్యూహాత్మకంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.

మిథునరాశి: (మే21-జూన్21): నిర్ణయాలను సమీక్షించుకుంటారు. పెట్టుబడులు, బీమా, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై నిర్ణయానికి వస్తారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. విలువైన వస్తువులు కొనుగోలులో జాగ్రత్త అవసరం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): రాజకీయాలు, సినిమా, టెలివిజన్ రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామి వ్యవహారశైలి ఆవేదన కలిగిస్తుంది. ఆధ్యాత్మిక, సాహితీ ప్రముఖుల్ని కలుసుకుంటారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): వృత్తిపరమైన సమావేశాలలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. హోటల్, ఆస్పత్రులు, బ్యాంకులు, సహకార సంఘాల ఉద్యోగులకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. విందు వినోదాలకు ఖర్చులు అధికం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి సత్ఫలితాలు సాధిస్తారు. ప్రముఖులను కలుసుకుంటారు. పదవులు లభిస్తాయి. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యాసంస్థల్లో ప్రవేశానికి ఏర్పాట్లు చేసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం. కీలక సమాచారం అందుకుంటారు. రియల్‌ఎస్టేట్, ఫర్నిచర్ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఫీజులు, స్టేషనరీ కొనుగోలుకు నిధులు సర్దుబాటవుతాయి. పెట్టుడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. పూర్వమిత్రులను కలుసుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రియతముల కోసం విలువైన వస్తువులు సేకరిస్తారు. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నిదానం అవసరం. భాగస్వామ్యాలు లాభిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): కొత్త ప్రాజెక్టుల గురించి ఆలోచిస్తారు. వైద్యం, యోగ, ధ్యానాలు, ఆహార నియమాలపై దృష్టి పెడతారు. వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక నిర్ణయాలకు తగిన సమయం కాదు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విద్యార్థులకు శుభప్రదం. విదేశీ విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. ప్రియతములకు సంబంధించిన సమాచారం కలవరం కలిగిస్తుంది.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): భూమి లావాదేవీలకు అనుకూలం, నిర్మాణరంగం వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడి నెలకొంటుంది. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లలో అసౌకర్యం కలగవచ్చు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

జిల్లాలు పెంచి ఉద్యోగులపై పనిభారం మోపారు

- 31 జిల్లాల్లో నూతన కమిటీలు
- 50 వేల మందితో మహాసభ
- టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి

కాకతీయ కాలనీ, డిసెంబర్ 31(వరంగల్ అర్బన్): పరిపాలన సౌలభ్యం కోసమని రాష్ట్రంలో జిల్లాలు పెంచి ప్రభుత్వ ఉద్యోగులపై పని భారం మోపారని టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు కారం రవీందరెడ్డి అన్నారు. ఆదివారం హన్మకొండ అలంకార్ జంక్షన్‌లోని టీఎన్జీవోస్ భవన్‌లో టీఎన్జీవోస్ వరంగల్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు కోల రాజేష్‌కుమార్ అధ్యక్షతన జరిగిన టీఎన్జీవోస్ వరంగల్ రూరల్ జిల్లా నూతన కార్యవర్గం పరిచయ వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు రవీందర్ రెడ్డి హాజరై మాట్లాడారు.



సమావేశంలో మాట్లాడుతున్న టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు కారం రవీందర్‌రెడ్డి

తెలంగాణ ఉద్యమంలో ప్రభుత్వ ఉద్యోగులు కీలకపాత్ర పోషించారని, సాధించుకున్న తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తానని హామీ ఇచ్చారని అన్నారు. రాష్ట్రంలో సమాన పనికి సమాన వేతనం కోసం ప్రభుత్వ కాంట్రాక్టు ఉద్యోగులు, ఒప్పంద కార్మికులు పోరాడుతూనే ఉన్నారన్నారు. ఒకే ఉద్యోగానికి వివిధ హోదాలుగా ఏర్పాటు చేసి ఉద్యోగులపై పనిభారం మోపి ప్రభుత్వం జీతాలు చెల్లిస్తోందని అసహనం వ్యక్తం చేశారు. ఉద్యోగుల ఐకమత్యాన్ని తెలియజేయడానికి జిల్లాలో కార్యవర్గాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో జనవరిలో హైదరాబాద్‌లో నిజాం కాలేజీ గ్రౌండ్‌లో 50 వేల మంది ప్రభుత్వ ఉద్యోగులతో పెద్ద ఎత్తున బహిరంగ సభ నిర్వహించి ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెస్తామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన బకాయిలన్నీ 2018 జూన్ నాటికల్లా వచ్చేలా కృషి చేస్తానన్నారు.

నూతనంగా ఎన్నికయిన టీఎన్జీవోస్ వరంగల్ రూరల్ జిల్లా నూతన కార్యవర్గం అధ్యక్షుడు రామ్‌కిషన్, కార్యదర్శి షఫీ అహ్మద్, అసోసియేట్ అధ్యక్షుడు జి.వేణుగోపాల్, కోశాధికారి సారంగపాణిలను అభినందించారు. ఉపేందర్ రెడ్డి, శ్రీనివాసరావు, జగన్మోహన్‌రావు, రత్నవీరాచారి, ఫణికుమార్, వేణుగోపాల్, రమేష్, లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

పోలీసులకు ఉత్తమ పతకాల ప్రకటన

వరంగల్ అర్బన్ క్రైం, డిసెంబరు31 : నూతన సంవత్సరం సందర్భంగా వరంగల్ పోలీసు కమిషనరేట్‌లో పోలీసు శాఖలో పని చేస్తూ విశిష్ట సేవలందించిన పోలీసు సిబ్బందికి రాష్ట్ర పోలీసు శాఖ ఉత్తమ సేవా పతకాలు ప్రకటించింది. ఉమ్మడి వరంగల్ జిల్లాగా ఉన్న కాలం నుంచి ఇప్పటి వరకు ఎన్నో సేవలదించినందుకు గాను ప్రభుత్వం వీరి సేవలను గుర్తించినట్లు సీపీ సుధీర్‌బాబు ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు.

సీసీఎస్‌లో ఎస్‌ఐగా విధు లు నిర్వర్తిస్తున్న ఇ.వెంకట సుబ్రహ్మణ్యేశ్వర్‌రావుకు ఉత్తమ సేవా పతకాన్ని ప్రకటించగా, ఏఆర్ విభాగంలో ఆర్‌ఐగా పని చేస్తున్న కందునూరి నాగయ్య, వరంగ ల్ సీసీఎస్‌లో పని చేస్తున్న హెడ్‌కానిస్టేబుల్ కె.శివకుమార్‌కు సేవా పతకాలను ప్రకటించింది.


సుబ్రహ్మణ్యేశ్వర్‌రావు, నాగయ్య, శివకుమార్, డి.ప్రభాకర్, సీఐ రఘుచందర్

శౌర్య పతకానికి ఎంపికైన ఫైర్ అధికారులు..

వరంగల్ డివిజన్‌లో పని చేస్తున్న అగ్నిమాపక శాఖ అధికారులు ఎంపికైనట్లు డివిజన్ అగ్నిమాపక శాఖ అధికారి కేశవులు వెల్లడించారు. హన్మకొండ అగ్నిమాపక కేంద్రంలో పని చేస్తున్న పాలకుర్తి కృష్ణకుమార్ శౌర్యపతకానికి, అడిషనల్ డీఎఫ్‌వోగా పని చేస్తున్న డి.ప్రభాకర్‌ను సేవ పతకానికి ఎంపిక చేశారన్నారు.

ఏటూరునాగారం సీఐ రఘుచందర్‌కు..

కృష్ణకాలనీ, డిసెంబర్ 31(జయశంకర్ జిల్లా): సమర్థవంతంగా విధులు నిర్వహించినందుకు గాను నూతన సంవత్సర కానుకగా రాష్ట్ర ప్రభుత్వం ఏటూరునాగారం సీఐ డి.రఘుచందర్‌కు సీఎం శౌర్య పతకం ప్రకటించింది. అలాగే జయశంకర్ జిల్లా పోలీస్‌శాఖలో ఉత్తమ సేవలందించినన రిజర్వు ఇన్‌స్పెక్టర్ బండ సతీష్, ఏఆర్ కానిస్టేబుల్ ఎన్.మధు, డిస్ట్రిక్ గార్డు కానిస్టేబుల్ పెద్దిరాజులకు ప్రభుత్వం కఠిన సేవా పతకాన్ని, ఏఆర్ ఎస్‌ఐ రౌతు శ్రీహరికి సేవా పతకాన్ని ప్రకటించింది. వీరిని ఎస్పీ ఆర్.భాస్కరన్ అభినందించారు.

మానుకోటలో చోరీ

ఐదు తులాల బంగారు ఆభరణాలు, రూ.1.50లక్షల నగదు అపహరణ

పోలీసులకు ఫిర్యాదు

మహబూబాబాద్ రూరల్, డిసెంబరు 31: మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని మందుల బజారులో రూ.1.50లక్షల విలువైన ఆభరణాలు (సుమారు 5తులాలు బంగారం)తో పాటు రూ.1.50లక్షల నగదు చోరీకి గురైనట్లు బాధితుడు ఒల్లెపు సురేష్ తెలిపారు. బాధితుడి కథనం ప్రకారం..

డిసెంబరు 18న కరీంనగర్‌కు పని నిమిత్తం కుటుంబ సభ్యులంతా కలసి వెళ్లారు. తిరిగి ఆదివారం మధ్యాహ్నం ఇంటికి చేరుకొని చూసేసరికి తాళం పగలకొట్టి ఉందని తెలిపారు. ఇంటిలోకి వెళ్లి చూడగా బీరువా తాళం పగులగొట్టి ఉందన్నారు. కాని అందులో ఉన్న నగదు, ఆభరణాలు కనిపించలేదు. గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకుపోయారని చెప్పారు. గతంలో రెండు సార్లు చోరీ జరిగిందని చెప్పారు. ఈ విషయమై స్థానిక టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

వైభవంగా మల్లన్నకు దృష్టి కుంభం

ఐనవోలు, డిసెంబర్ 31(వరంగల్ అర్బన్): వరంగల్ అర్బన్ జిల్లా ఐనవోలు జాతర ఉత్సవాలకు ముందు మల్లికార్జునస్వామికి నిర్వహించే దృష్టి కుంభంను ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి నాలుగు రోజుల పాటు సాగిన సుధావలి వర్ణలేపనం కార్యక్రమం శనివారం రాత్రి పూర్తయింది. దృష్టి దోశాలు జరుగకుండా చేసే ఈ కార్యక్రమంలో స్వామి, అమ్మవార్లకు రంగులతో ఉళ్మినినం చేసి నేత్రాలకు మైనం పెట్టారు.

సుర్యోదయానికి ముందు కుంభహారతితో మూడు సార్లు ఆలయం చుట్టు ప్రదిక్షణ చేస్తూ గుమ్మడికాయలు, నిమ్మకాయలను కొడుతూ వేద పారయాణం చేశారు. గర్భగుడికి ఎదురుగా అర్ధ మండపంలో క్వింటాల్ అన్నంను రాశిగా పోసి కుంకుమ హారతులను వెలిగించారు. అన్నం రాశికి ఎదురుగా దర్పణం(అద్దం) రాశికి అవతల మేకపిల్లను నిలిపారు. స్వామి అమ్మవార్ల నేత్రాలకు పెట్టిన మైనంను వెనుకాల నుంచి తొలగించారు. స్వామి వారి దృష్టి నేరుగా అన్నం రాశి, దర్పణం, మేకపిల్లపై పడింది. అనంతరం నాలుగు రోజుల పాటు నిలిచిన అర్జిత సేవలు కొనసాగాయి.


దృష్టి కుంభం పూర్తయ్యాక మండపంలో దర్శించికుంటున్న ఈవో, ట్రస్టు బోర్డు, అర్చకులు

ఇన్‌చార్జి ఈవో సదానందం, వేద పండితుడు పరుషోత్తం శర్మ, ప్రధాన అర్చకుడు నందనం శివరాజయ్య, ముఖ్య అర్చకులు పాతర్లపాటి రవీందర్‌శర్మ, శ్రీనివాస్‌శర్మ, పురోహిత్ మధుకర్‌శర్మ, నందనం భానుప్రసాద్‌శర్మ, మధుశర్మ, ఉప్పుల శ్రీనివాస్‌శర్మ, బక్కయ్యశర్మ, చిక్కాశర్మ, దేవేందర్‌శర్మ, పోశయ్యశర్మ, ఉద్యోగులు, ఒగ్గు పూజారులు పాల్గొన్నారు.

దృష్టికుంభం తర్వాత దేవస్థానం చైర్మన్ గజ్జెల్లి శ్రీరాములు, ధర్మకర్తలు, ప్రజాప్రతినిధులు స్వామి వారిని దర్శించుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

గూడూరు రూరల్, డిసెంబరు 31: మహబూబాబాద్ జిల్లా మండలంలోని అప్పరాజుపల్లి గ్రామానికి చెందిన ఓ యువకుడు శనివారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. బండి రాజు (28) సొంతపని మీద ద్విచక్రవాహనంపై మహబూబాబాద్‌కు వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా గోవిందాపురం బ్రిడ్జి వద్ద ద్విచక్రవాహనం అదుపుతప్పి పాకాల వాగులో పడ్డాడు. వెనుకాల వస్తున్న వాహనాదారులు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మహబూబాబాద్ జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్స చేస్తుండగా రాజు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

మృతుడి భార్య స్వప్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి తల్లిదండ్రులు, భార్య, కుమారుడు ఉన్నారు.

సంక్షిప్త వార్తలు


మాట్లాడుతున్న వన్నాల శ్రీరాములు

'ఆప్కో బకాయిలను విడుదల చేయాలి'

కమలాపూర్, డిసెంబరు31 : రాష్ట్రంలోని చేనేత సొసైటీలకు ఆప్కో చెల్లించాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీజేపీ మాజీ ఎమ్మెల్యే, జాతీయ చేనేత బోర్డు మాజీ డైరెక్టర్ వన్నాల శ్రీరాములు అన్నారు. కమలాపూర్‌లో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో మూడున్నర సంవత్సరాల నుంచి చేనేతకు బడ్జెట్ కేటాయించడంలేదన్నారు. ప్రభుత్వ విధానాల వల్ల చేనేత సొసైటీలు దివాళ తీసే పరిస్థితికి వచ్చే ప్రమాదం ఉందన్నారు. రూ.1200 కోట్లు చేనేతకని ప్రకటించిన ప్రభుత్వం ఇప్పటివరకు ఏలాంటి ప్రణాళికను రూపొందించలేదన్నారు. సహకార చేనేత సంఘాలకు ఆప్కో ఆరు నెలల నుంచి చెల్లించాల్సిన రూ.8 కోట్లు వెంటనే విడుదల చేయాలన్నారు. లేనిచో ఆప్కో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని ఆయన హెచ్చరించారు. సమావేశంలో బీజేపీ మండల నాయకుడు తుమ్మ శోభన్‌బాబు, సొసైటీ డైరెక్టర్ రాజమౌళి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సూరెపెల్లి సుజాతపై తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలి

చైతన్య మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు అనిత

వడ్డెపల్లి, డిసెంబరు 31: శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ సూరెపల్లి సుజాతపై ఆర్ఎస్ఎస్ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజా సంఘాల నాయకులు, మేధావులు తిప్పి కొట్టాలని చైతన్య మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు అనిత పిలుపునిచ్చారు. ఈ నెల 25న శాతవాహన యూనివర్సిటీలో విద్యార్థులు అంబేద్కర్ ఆలోచన విధానాన్ని కొనసాగిస్తూ దళితులు, మహిళలకు వ్యతిరేకమైన మనుస్మృతిని దహనం చేశారని, ఈ క్రమంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ హిందూమతోన్మాద మూకలు కావాలని విద్యార్థులు భరత మాత ఫొటోను దహనం చేస్తున్నారంటూ దాడికి పూనుకోవడంతోపాటు సూరిపెల్లి సుజాతపై తప్పుడు ప్రచారం చేయడాన్ని నిరసిస్తూ ప్రజా సంఘాల నాయకులు ఆదివారం హన్మకొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రదర్శన నిర్వహించారు.

ఈ సందర్భంగా అనితతోపాటు కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరల అభినవ్, టీపీఎఫ్ రాష్ట్ర నాయకులు జనగాం కుమారస్వామి మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగానికి బదులు మనుస్మృతినే అమలుచేస్తూ బ్రాహ్మణీయ భావజాలాన్ని, హిందూ మతోన్మాదాన్ని ప్రోత్సహిస్తూ దళితులు, మైనారిటీలు, మహిళలపై దాడులు కొనసాగిస్తున్నారని దుయ్యబట్టారు. కార్యక్రమంలో టీపీఎఫ్ నాయకులు ప్రవీణ్‌కుమార్, గురిమిళ్ల రాజు, రమ తదితరులు పాల్గొన్నారు.



మేడారానికి బస్సులేవి?

ఏటూరునాగారం రూరల్ (జయశంకర్ జిల్లా)

- ముందస్తు మొక్కులు చెల్లించేందుకు వెళ్లే భక్తులకు తప్పని తిప్పలు
- గత్యంతరం లేక ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్న వైనం
- ఇరుగుపొరుగు మండలాల మీదుగా మేడారానికి అరకొర బస్సు సర్వీసులతో సరి..

ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర మేడారం. ఈనెల 31 నుంచి ఫిబ్రవరి 3 దాకా జరుగనున్న ఈ మహా వేడుకకు కోటిపైగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని అంచనా. ఈనేపథ్యంలో జాతరకు ముందే భక్తులు మేడారం చేరుకొని అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకుంటుండటం గమనార్హం. ఈవిషయం తెలిసినా భక్తులకు రవాణా సౌకర్యాలు కల్పించడంలో ఆర్టీసీ అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్న వైనంపై వివరాలివీ..

ఇరుగుపొరుగు జిల్లాలతో పాటు ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తదితర రాష్ట్రాల నుంచి కూడా వనదేవతలకు ముందస్తు మొక్కులను సమర్పించుకునేందుకు మేడారానికి వస్తున్నారు. కానీ, ఆర్టీసీ అధికారులు ముందస్తు మొక్కులు సమర్పించుకునే భక్తుల సౌకర్యార్థం మేడారానికి బస్సులను నడపడంలేదు. దీంతో ఏటూరునాగారం, కన్నాయిగూడెం, వాజేడు, వెంకటాపురం(నూగూరు), మంగపేట మండలాల నుంచి మేడారం చేరుకునేందుకు భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. గత్యంతరం లేక ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణిస్తూ అమ్మవార్లను దర్శించుకుంటున్నారు. ప్రస్తుతం ఆయా మండలాల భక్తులు బస్సుల్లో మేడారం చేరుకోవాలంటే తాడ్వాయి మీదుగా పస్రా చేరుకోవాలి.

అడపాదడపా బస్సులు నడుపుతుండటంతో..

పస్రా నుంచి మేడారానికి అడపాదడపా బస్సులను నడుపుతుండడంతో గంటల తరబడి భక్తులు బస్సుల రాక కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితులు. దీంతో అమ్మవార్లను దర్శించుకునేందుకు ప్రైవేట్ వాహనాల వైపు భక్తులు మొగ్గు చూపుతున్నారు. ఆర్టీసీ అధికారులు ముందస్తుగా వచ్చే భక్తుల సౌకర్యార్థం ఏటూరునాగారం నుంచి తాడ్వాయి మీదుగా మేడారానికి ప్రతిరోజు బస్సులను నడిపితే బాగుంటుంది. జాతరకు వారం ముందు నుంచే స్పెషల్ బస్సులను నడుపుతారు. కానీ, అంతకుముందు నుంచే భక్తుల తాకిడి మొదలవుతుందనే అంశాన్ని ఆర్టీసీ గ్రహించాలి.

కనీస వసతులు కరువై..

ముందుగా మొక్కులు సమర్పించుకునేందుకు వచ్చే భక్తులకు మేడారంలో కనీస వసతులు కల్పించకపోవడంతో ఇబ్బందులుపడుతున్నారు.

పవిత్రమైన జంపన్నవాగులో భక్తులు స్నానం చేసే అవకాశం లేకుండాపోతోంది. జంపన్నవాగులో మురికినీరు ఉంటుండడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. దర్శనానికి వచ్చే భక్తులకు మంచినీటి సౌకర్యం కాని, మరుగుదొడ్లు, దుస్తులు మార్చుకునేందుకు కూడా ఏర్పాట్లను చేయకపోవడం గమనార్హం.

జాతరను సక్సెస్ చేయాలి

ధర్మకర్తల మండలి చైర్మన్ కాక లింగయ్య



విలేకరులతో మాట్లాడుతున్న కాక లింగయ్య

మేడారం, డిసెంబర్ 31

తాడ్వాయి మండలంలోని మేడారంలో జనవరి 31 నుంచి ఫిబ్రవరి 3 వరకు జరిగే సమ్మక్క-సారలమ్మ మహాజాతరను విజయవంతం చేయడమే తమ లక్ష్యమని ధర్మకర్తల మండలి చైర్మన్ కాక లింగయ్య పేర్కొన్నారు. ఆదివారం మేడారంలో వివిధశాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ కోటికిపైగా భక్తులు తరలివచ్చే జాతరలో ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. క్యూలైన్లు, చలువ పందిళ్లు, తాగునీరు, వీఐపీల దర్శనంతో పాటు బెల్లం(బంగారం) ప్రతీ భక్తుడికి ప్రసాదంగా అందించేందుకు కృషి చేస్తామన్నారు. జాతర మూడురోజుల సమయంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో గద్దెల ఆవరణలో సిబ్బందిని నియమించి భక్తులకు అసౌకర్యాలు కలుగకుండా చూస్తామని అన్నారు. జాతరను జాతీయ పండుగగా గుర్తించేందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని, జాతర విజయవంతానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు.



ఎత్తు బెల్లంతో క్యూలైన్‌లో నిల్చున్న భక్తులు



సమ్మక్కతల్లికి మొక్కులు చెల్లిస్తున్న భక్తులు



సారలమ్మకి మొక్కులు చెల్లిస్తున్న భక్తులు

ముందస్తు మొక్కుల సందడి

మేడారం, డిసెంబర్ 31: తాడ్వాయి మండలంలోని మేడారం మహాజాతర సమీపిస్తున్న తరుణంలో ముందస్తుగా వచ్చే భక్తుల రద్దీ రోజురోజుకూ పెరుగుతోంది. ఆదివారం వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు అధికసంఖ్యలో మేడారం చేరుకున్నారు. జంపన్నవాగులో స్నానం చేసి, కళ్యాణకట్ట వద్ద తలనీలాలు సమర్పించారు. వనదేవతల గద్దెలను దర్శించుకుని పసుపు, కుంకుమ, బెల్లం(బంగారం), పూలు, పండ్లు, చీర,సారె సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. బ్యాండు వాయిద్యాల నడుమ శివసత్తులు పూనకాలతో వనదేవతల దర్శనానికి వచ్చారు. ఈసమయంలో గద్దెల పరిసరాలు సందడిగా మారాయి. గద్దెల పరిసరాల్లో వంటావార్పు చేసుకుని విందుభోజనాలు ఆరగించారు.

వనదేవతలను దర్శించుకున్న త్రిపుర పోలీస్ ఉన్నతాధికారి

త్రిపుర రాష్ట్రంలో డీజీపీ స్థాయి పోలీసు ఉన్నతాధికారిగా వ్యవహరిస్తున్న నాగరాజు ఆదివారం వనదేవతలను దర్శించుకున్నారు. అమ్మవార్లకు చీర,సారె, పసుపు,కుంకుమ, బెల్లం(బంగారం) సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఎండోమెంట్ అధికారులు ఆయనకు స్వాగతం పలికారు.



తలనీలాలు సమర్పిస్తున్న భక్తులు



ప్రాజెక్ట్‌లు పూర్తిచేస్తాం

నియోజకవర్గంలోని పెండింగ్ ప్రాజెక్ట్‌లను పూర్తి చేయిస్తాను.. డబుల్‌బెడ్ రూం ఇళ్లు నిర్మించి ఇచ్చేందుకు కృషి చేస్తాం. మిషన్‌భగీరథ పథకం ద్వారా ఇంటింటికి తాగు నీరు అందచేస్తాం. బాలికలకు డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాలలు ఈ విద్యా సంవత్సరం నుంచే ప్రారంభించేందుకు కృషి చేస్తాం.

- ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే, పాలకుర్తి



ప్రతి పల్లె సస్యశ్యామలం కావాలి

నూతన సంవత్సరంలో జిల్లా సమగ్రాభివృద్ధి జరగాలి. పారిశ్రామిక కారిడార్ సాధనకు కృషిచేస్తా. అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యేలా చేయూత అందిస్తా. ప్రజలకు అందుబాటులో ఉంటా.. ప్రణాళిక బద్ధంగా నియోజకవర్గ పురోగతికి ప్రయత్నిస్తాను..

- ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, ఎమ్మెల్యే, జనగామ



'డబుల్' ఇళ్ల నిర్మాణమే లక్ష్యం

ఈ ఏడాది నియోజకవర్గంలో డిగ్రీ కాలేజీ ఏర్పాటుకు కృషిచేస్తాను.. ఉప్పుగల్లు, నవాబుపేట రిజర్వాయర్లను ఈ ఏడాది పూర్తి చేయిస్తా.. డబుల్ బెడ్‌రూమ్‌ల నిర్మాణానికి నిధులు ఇప్పిస్తా.. డివిజన్ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ పనులు పూర్తి చేయిస్తాను.

- డాక్టర్ తాటికొండ రాజయ్య, ఎమ్మెల్యే, స్టేషన్ ఘన్‌పూర్



పథకాలు ప్రజలకు చేర్చుతా..

ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతీ సంక్షేమ పథకం ప్రజలకు అందేలా చూడటమే ప్రధాన లక్ష్యం. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలు, కన్నెపల్లి పంపుహౌస్ పనులు సత్వరమే పూర్తయ్యేలా దృష్టి సారించాం. 6వేల డబుల్ బెడ్‌రూం ఇళ్లను పూర్తి చేసి 2018లో నిరుపేదలకు అందించడం మరో లక్ష్యం.

- ఆకునూరి మురళి, కలెక్టర్, జయశంకర్ భూపాలపల్లి



సమగ్రాభివృద్ధే ధ్యేయం..

భూపాలపల్లి నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తా. జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న ప్రభుత్వ ఆస్పత్రిని ఈ ఏడాది పూర్తి చేయడమే కాకుండా వైద్యసేవలు అందించేలా దృష్టి సారిస్తాం. జిల్లా కేం ద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు భవనాలు నిర్మాణమయ్యేలా ప్రత్యేక చర్యలు చేపడుతా.

- సిరికొండ మధుసూదనాచారి, శాసనసభ స్పీకర్



రెండు పంటలు పండేలా..

2018లో పరకాల నియోజకవర్గాన్ని కనీవినీ ఎరుగని రీతిలో తీర్చిదిద్దుతాను.. జూన్ నాటికి కాళేశ్వరం నీటితో ప్రతి చెరువును నింపి రెండు పంటలు పండేలా చేస్తాను. సంక్రాంతికి గోధావరి నీటిని మిషన్‌భగీరథతో గ్రామాలకు అందిస్తాం. పరకాల సివిల్ ఆసుపత్రి స్థాయిని వంద పడకలకు పెంచేలా కృషిచేస్తాను.

- చల్లా ధర్మారెడ్డి, పరకాల ఎమ్మెల్యే



సంకల్ప సిద్ధిరస్తు

కొత్త లక్ష్యాలు, ధ్యేయాలతో 2018 సంవత్సరానికి స్వాగతం పలికిన ప్రముఖులు

అభివృద్ధి బాటలో సరికొత్త మైలురాళ్లను చేరుకుంటామని ఆశాభావం



'మేడారం'పై ప్రత్యేక దృష్టి...

జనవరి 31 నుంచి ఫిబ్రవరి 3 వరకు జరిగే మేడారం జాతరను విజయవంతం చేయడమే 2018లో మా ప్రధాన లక్ష్యం. గతంలో లాగే వన్‌వేతోపాటు టెక్నాలజీని ఉపయోగించి జాతరలో మరిన్ని మార్పులు తీసుకువస్తున్నాం. మేడారం విజయవంతానికి కృషి చేస్తాం.

- ఆర్.భాస్కరన్, ఎస్పీ, జయశంకర్ భూపాలపల్లి జిల్లా



ప్రగతి కాంతులు ప్రసరించాలి

ఈ ఏడాది నుంచి వ్యవసాయానికి 24 గంటల కరెంట్‌ను అందించనున్నాం. ఆకాంక్షించారు.బడుగు, బలహీనవర్గాల అభివృద్ధికి మరింత నిబద్ధతతో పనిచేస్తాం. విద్య, వైద్య, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో రాష్ట్రం దూసుకెళ్లాలి. ప్రజలు

- డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి



కొత్త కార్యాలయాలు అందుబాటులోకి..

ఈ ఏడాది మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ కాంప్లెక్స్, ఎస్పీ కార్యాలయాల భవన నిర్మాణాలు పూర్తవుతాయి. ఇప్పటికే భూసేకరణ పూర్తయింది. గతేడాది నేర్పిన అనుభవాలతో ఈసారి అభివృద్ధికి ప్రణాళికలు రచిస్తాం.

- జేసీ దామోదర్‌రెడ్డి, మహబూబాబాద్ జిల్లా



అన్ని రంగాల్లో ముందంజ

అర్బన్, రూరల్ జిల్లాలు అన్ని రంగాల్లో పురోగతి సాధించాలి. ఈ ఏడాది అందుకు ప్రత్యేక కృషిచేస్తాను. ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు ఇందుకు సహకారం అందించాలి.. ప్రభుత్వ సహకారంతో ఈ రెండు జిల్లాలను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపేందుకు ప్రయత్నిస్తాను.

- అమ్రపాలి, అర్బన్ కలెక్టర్, రూరల్ జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్.



'మహా' అభివృద్ధిలో రాజీపడను..

స్మార్ట్‌సిటీ, అమృత్, సీఎం ప్రకటిత నిధులు ఇలా మొత్తంగా రూ.1500 కోట్ల అభివృద్ధి పనుల పూర్తికి 'టార్గెట్ -2018' పేరిట మిషన్‌తో ముందుకెళ్లనున్నాం. మిగిలిన అభివృద్ధి పనుల్లో వేగం పెంచే విషయంలో రాజీపడకుండా కృషిచేస్తాం. మిషన్ భగీరథ ఫలాలు కూడా ఇదే సంవత్సరంలో అందనున్నాయి.

- నన్నపునేని నరేందర్, గ్రేటర్ వరంగల్ మేయర్



ఈ ఏడాదే ఎన్నికలు జరగొచ్చు..

ప్రజాప్రతినిధుల అవినీతి అక్రమాలను వెలికితీసి వారిని ప్రజల ముందు దోషులుగా నిలబెడతాం. 2018లో ఎన్నికలు జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి. మరోసారి నర్సంపేట నుంచి గెల్చి అభివృద్ధి పనులను పూర్తి చేయిస్తాను. టీడీపీకి పూర్వవైభవం తీసుకొస్తాను. రైతులకు అండగా పోరాడుతాను.

- రేవూరి ప్రకాశ్‌రెడ్డి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు



పాఠశాలలను బలోపేతం చేస్తాం

జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తాం. ఉపాధ్యాయులు సమయపాలన పాటించేలా పర్యవేక్షిస్తాం.. పాఠశాల యాజమాన్య కమిటీలు, స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం సాధిస్తాం. పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రత్యేక తరగతులను నిర్వహిస్తాం.

- డీఈవో సత్యప్రియ, మానుకోట



కాంగ్రెస్‌కు పూర్వ వైభవం

కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యం. 2017లో పార్టీ పటిష్ఠతకు తీసుకున్న చర్యలు సత్ఫలితాలను ఇచ్చాయి. మా పోరాటాలకు ప్రజలు మద్దతు లభించడం స్ఫూర్తినిచ్చింది. టీఆర్ఎస్‌ను గద్దె దించడమే లక్ష్యంగా పోరాడుతాం.

- నాయిని రాజేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు



బీజేపీని బలోపేతం చేస్తా..

బీజేపీని జిల్లాలో బలోపేతం చేస్తా. ప్రజల మధ్య ఉంటూ, వారి సమస్యలపై పోరాటం చేస్తా. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళతాను. టీఆర్ఎస్ వైఫల్యాలను ఎండగడతాం.

- రావుపద్మ, బీజేపీ అర్బన్ జిల్లా అధ్యక్షురాలు



స్మార్ట్ పోలీసింగ్‌తో ప్రజలకు చేరువగా..

ఈ ఏడాది మహబూబాబాద్ జిల్లాలో స్మార్ట్ పోలీసింగ్‌ను విస్తరిస్తాం. నేరాలను తగ్గించేందుకు నూతన టెక్నాలజీని వాడనున్నాం. ఇప్పటికే పోలీస్ అధికారులను హైదరాబాద్‌లో శిక్షణకు పంపించాం. ఫింగర్ ప్రింట్ మిషన్‌లను ఇప్పటికే ఉపయోగిస్తున్నాం. అక్రమ వ్యాపారాలను ఉపేక్షించం.

- ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి, మహబూబాబాద్ జిల్లా

Define population and community

CHAPTER-13

ECOLOGICAL ADAPTATIONS, SUCCESSION AND ECOLOGICAL SERVICES

Jr. Inter Botany



Y.Somaprasad Reddy
Senior Faculty

VERY SHORT ANSWER TYPE QUESTIONS [2 MARKS]

1. **Climax stage is achieved quickly in secondary succession as compared to primary succession. Why ?**

Ans. Some soil or sediment is present in secondary succession.

2. **Among bryophytes, lichens and ferns which one is a pioneer species in a xeric succession ?**

Ans. Lichens are pioneer species.

3. **Give any two examples of xerarch succession.**

Ans. Newly cooled larva, bare rock, desert.

4. **Name the type of land plants that can tolerate the salinities of the sea.**

Ans. Halophytes Ex: Rhizophora, Avicenia

5. **Define heliophytes and sciophytes. Name a plant from your locality that is either heliophyte or sciophyte.**

Ans. Plants which grow in direct sunlight are called heliophytes Ex : Tridax, grass Plants which grow in shady places are called sciophytes Ex : Ferns, Mosses

6. **Define population and community.**

Ans. Population : It is a group of similar individuals belonging to the same species found in an area.
Community : It is an assemblage of all the populations (belonging to different species) occurring in an area.

7. **Define communities. Who classified plant communities into hydrophytes, mesophytes and xerophytes ?**

Ans. 1. Community : An assemblage of all populations (belonging to different species) occurring in an area is called community.
2. Warming classified palnt communities into hydrophytes, mesophytes and xerophytes.

8. **Hydrophytes show reduced xylem. Why ?**

Ans. In hydrophytes, the absorption of water takes place through all over the surface of the plant body. So xylem is reduced.

SHORT ANSWER TYPE QUESTIONS [4 MARKS]

1. **What are hydrophytes? Briefly discuss the different kinds of hydrophytes with examples ?**

Ans. Plant growing in water or in very wet conditions are called hydrophytes.
Hydrophytes are 5 types based on the way of developing in water.
1. Free floating hydrophytes : They float freely on water. They have no contact with soil. Ex : Pistia, Lemna, Salvinia.
2. Rooted hydrophytes with floating leaves : Roots of these plants are fixed in mud. Leaves have long petioles and float on water surface. Ex : Nelumbo, Nymphaea and Victoria regia.
3. Submerged suepended hydrophytes : These are not rooted. But they are completely submerged and suspended in water. Ex : Hydrilla, and Utricularia
4. Submerged rooted hydrophytes : They are rooted at the bottom of the pond and remain submerged in water. Ex : Vallisneria
5. Amphibious plants : They live partly in air and partly in water. Ex : , Limnophila, Sagittaria and Typha

2. **Enumerate the morphological adaptations of hydrophytes.**

Ans. Morphological adaptations in hydrophytes :
1) Roots may be absent or poorty developed.
2) In some plants submerged leaves compensate for roots.
3) Root caps are usually absent. However in some amphibious plants which grow in mud, roots are well developed with distinct root caps.
4) In some plants, root caps are replaced by root pockets.
5) Roots, if present, are generally fibrous, adventitious, reduced in length, unbranched or poorly branched.
6) Stem is long, slender and flexible.
7) Leaves are thin, and either long and ribbon - shaped or long and linear or finely dissected.
8) Floating leaves are large and flat with their upper surfaces coated with tax.

3. **List out the anatomical adaptations of hydrophytes.**

Ans. Anatomical Adaptations :
1) Cuticle is totally absent in the submerged parts of the plants. It may be present as very fine film on the surface of parts that are exposed to atmosphere.
2) Thin walled epidermal cells help in absorption and assimilation by having chloroplasts.
3) Stomata are totally absent in submerged forms or non - functioinal as in Potamogeton.
4) The floating leaves of Nelumbo possess stomata only on the upper surface (epistomatous).
5) Mechanical tissues like collenchyma and sclerenchyma are absent, because the plants are not exposed to stress and strain.
6) Water is absorbed through all over the surface of plant body, so the xylem is poorly developed. But phloem is relatively better developed.
7) Aerenchyma present in all parts of all hydrophytes, provides buoyancy.

4. **Write a brief account on classification of xerophytes.**

Ans. Plants growing in water deficient or physiologically dry habitats are called xerophytes.
Xerophytes are 3 types based on their morphology, physiology and life cycle pattern.
1. Ephemerals : These are annuals which complete their life cycle within 6 - 8 weeks. They are also called drought evaders or drought escapers. Ex : Tribulus
2. Succulents : These are drought avoiding plants. They absorb large amounts of water during rainy season and store in their parts in the form of mucilage. Those parts become fleshy and succulent. Stored water is used during dry periods.
Eg : (a) Root succulents - Asparagus;
(b) Stem succulents - Opuntia;
(c) Leaf succulents - Bryophyllum, Aloe
3. Non succulents - These are true xerophytes. These are perennial and withstand prolonged period of drought. Eg : Casuarina, Nerium.

5. **Enumerate the morphological adaptations of xerophytes.**

Ans. Morphological adaptations in xerophytes :
1) Roots are long with extensive branching spread over wide areas.
2) Root hairs and root caps are very well developed.
3) Stems are usually covered by hairs and or waxy coatings.
4) Stems are stunted, woody, hard and covered with thick bark.
5) Leaves are very much reduced, small, scale like and some times modified into spines to reduce the rate of transpiration.

6. **Give in detail the anatomical adaptations shown by xerophytes.**

Ans. Anatomical adaptations :
1) Epidermis is covered by thick cuticle to reduce transpiration.
2) Epidermal cells are thick walled and may have silica crystals.
3) Multilayered (multiple) epidermis is present as leaves of Nerium.
4) Leaves and stem of Calotropis consists of waxy coating.
5) Stomata are generally confined to lower epidermis of leaves (hypostomatous) and present in pits (sunken stomata) linked with hairs. Eg : Nerium.
6) Mesophyll in leaves is very well differentiated into palisade and spongy parenchyma.
7) Mechanical tissues are very well developed.
8) Vascular tissues are very well developed.

Scholarship Alert

Lok Sabha Research Fellowships 2018-19

Category: National
Description: To enthuse researchers with the opportunity to undertake research of high standards on parliamentary themes, Lok Sabha Secretariat is offering fellowships for two-years in the same.
Eligibility: The applying candidate should not be less than 25 years and not more than 70 years of age on the last date of application, with post- graduation degree in any social science discipline with outstanding research publications and academic record in any discipline related to parliamentary studies or expert in his or her area of interest.
Prizes & Rewards:INR 10L will be given for writing books and contingency grant of INR 50K for purchase of journals, books, stationaries, travel and other relate expenses. The grant will be given in installments upon satisfactory progress of the project.
Last Date to Apply: January 10, 2018
Application: Applications can be sent online as well as via post to The Director, Lok Sabha Secretariat, Room No. F-121, Parliamentary Library Building, New Delhi-110001.
Short Source URL: http://www.b4s.in/AJ/LSR3

Vel Tech Mahatma Gandhi National Merit Scholarship 2018

Category: National
Description: Students planning to pursue their higher education after class 12who are meritorious and have proven their caliber with academic excellence are invited under this scholarship to avail financial assistance for hassle-free continuation of their studies. The candidate will have to appear in the VTUEEE examination.
Eligibility: Students having cleared class 12 or appearing for the same in the coming examination of 2018 can apply for this scholarship.
Prizes & Rewards: Toppers of PCM and BPC will get 100% tuition fee waiver. Students who secure more than 95% will get 75% waiver in tuition fee, 90-94.9% scorers will get 50% waiver in tuition fee, 80- 89.9% will be given 25% scholarship towards their tuition fee and the ones who score between 70- 79.9% will be eligible for 10% off on tuition fee. Top rank holders will get varying tuition fee waiver based on their position in VTUEEExamination.
Last Date to Apply: January 15, 2018
Application: Application can be submitted online.
Short Source URL: http://www.b4s.in/AJ/VTM1

Humanities and Social Sciences Scholarship, IIT Gandhinagar 2018



Category: National
Description: Indian Institute of Technology, Gandhinagar is accepting applications for scholarships for M.A. in Humanities and Social Sciences. This is offered to provide critical ability to approach the world and its challenges.
Eligibility: Candidate holding graduation degree or waiting for their results of final year from any discipline, but secure 55% or equivalent in GPA or CPI in graduation to be eligible for this scholarship.
Prizes & Rewards: Candidates securing a seat will receive INR 5000 p.m., travel grant of up to INR 60K and hostel accommodation on sharing basis. Candidates belonging to reservation category can also apply based on the guidelines of UGC or Supreme Court of India.
Last Date to Apply: January 15, 2018
Application: Applications can be made online only.
Short Source URL: http://www.b4s.in/AJ/HAS3

Courtesy: www.buddy4study.com

రక్త సంబంధాలు



Panditi Meenakshi pavan
Senior Faculty

ప్రస్తుత పోటీ పరీక్షల్లో రక్తసంబంధాలపై మూడు లేదా నాలుగు ప్రశ్నలు తప్పనిసరిగా ఉంటున్నాయి. వివిధ ప్రశ్నల తీరును అభ్యర్థి సులువుగా అర్థంచేసుకొని స్పష్టమైన అవగాహన ఏర్పరచుకోవాలనే ఉద్దేశంతో ఈ టాపిక్‌కు సంబంధించి ఐదు విధాల ప్రశ్నలను, వివరణలను అందిస్తున్నాం. ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో అభ్యర్థి నూరు శాతం మార్కులు సాధించడానికి రక్త సంబంధాలపై (fundamentals) పూర్తి అవగాహన అవసరం. కొన్ని ముఖ్య ఫండమెంటల్స్‌ను ఈ దిగువ తెలియజేస్తున్నాం. అభ్యర్థి జాగ్రత్తగా అవగాహన చేసుకొని సమాధానాన్ని గుర్తించాలి.

ఫండమెంటల్స్

1. తల్లి సోదరుడు - మేనమామ
2. మేనమామ భార్య - అత్తయ్య
3. తండ్రి సోదరి - మేనత్త
4. మేనత్త భర్త - మామయ్య
5. భార్య లేక భర్త తండ్రి - మామగారు
6. భార్య లేదా భర్త తల్లి - అత్తగారు

ఈ ఆరు సంబంధాలు చాల జాగ్రత్తగా గుర్తుపెట్టుకోవాలి.

తండ్రి సోదరుడు - పెదనాన్న లేదా చిన్నాన్న
తల్లి లేదా తండ్రి కుమారుడు - సోదరుడు
తల్లి లేదా తండ్రి కుమార్తె - సోదరి
తల్లి లేదా తండ్రి ఏకైక కుమారుడు - అతనే (Himself)
తల్లి లేదా తండ్రి ఏకైక కుమార్తె - ఆమెనే (Herself)
తల్లి తల్లి - అమ్మమ్మ
తండ్రి తల్లి - నాయనమ్మ
తల్లి సోదరి - పెద్దమ్మ లేదా చిన్నమ్మ లేదా పినతల్లి
కుమారుని భార్య - కోడలు
కుమార్తె భర్త - అల్లుడు
మేనత్త లేదా మేనమామ కుమారుడు - కజిన్
మేనత్త లేదా మేనమామ కుమార్తె - కజిన్
భర్త లేదా భార్య సోదరి -వదిన లేదా మరదలు
భర్త సోదరుడు - బావ లేదా మరిది
భార్య సోదరుడు - బావమరిది
అన్న భార్య - వదిన
తమ్ముని భార్య - మరదలు
సోదరి భర్త - బావ
మా తాతగారి ఏకైక కుమారుడు - తండ్రి
చెపుతున్న వ్యక్తి పురుషుడు అయినప్పుడు: సోదరి కొడుకు - మేనల్లుడు; సోదరి కూతురు - మేనకోడలు
చెపుతున్న వ్యక్తి స్త్రీ అయినప్పుడు: సోదరుడి కుమారుడు - మేనల్లుడు; సోదరుడి కుమార్తె - మేనకోడలు
మేనల్లుడు లేదా మేనకోడలి కుమారుడు - మనవడు
మేనల్లుడు లేదా మేనకోడలి కుమార్తె - మనుమరాలు

మోడల్ - 1

ఈ మోడల్‌కు సంబంధించిన ప్రశ్నలు డైరెక్ట్‌గా గాని అంటే ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ, పార్కులో ఉన్న వ్యక్తిని చూపిస్తూ, రోడ్డుపై వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ రేడియో వింటున్న వ్యక్తిని చూపిస్తూ అని ఈ విధంగా ఇన్‌డైరెక్ట్‌గా గాని ఉంటాయి. కాబట్టి అభ్యర్థి చాల నిశితంగా పరిశీలిస్తూ అవగాహన చేసుకొని పూర్తిగా జాగ్రత్తగా సమాధానం గుర్తించాల్సి వుంటుంది.

1. ఫొటోలో గల ఒక వ్యక్తిని చూపిస్తూ అజయ్ ఇలా అంటున్నాడు, "అతను నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు" అయిన అజయ్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతాడు?

ఎ) తండ్రి బి) కుమారుడు
సి) సోదరుడు డి) ఎవరూకాదు

సమాధానం : (బి)

వివరణ : ప్రశ్నలో అతను అంటే ఫొటోలోని వ్యక్తిగాను, నా అంటే చెపుతున్న వ్యక్తి అజయ్‌గాను భావించాలి.
అతను నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు
నా తల్లి భర్త అంటే అజయ్ తల్లికి భర్త అంటే అజయ్ తండ్రి.
నాతల్లి భర్త కుమార్తె అంటే అజయ్ తండ్రికి కుమార్తె అంటే అజయ్‌కు సోదరి
నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుడు అంటే అజయ్ సోదరికి ఏకైక సోదరుడు అజయ్‌యే.
నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు అంటే అజయ్‌కు కుమారుడు
కాబట్టి ఫొటోలోని వ్యక్తి అజయ్‌కు కుమారుడు అవుతాడు.

2. అనిల్‌ను పరిచయం చేస్తూ సునీల్ ఇలా అంటున్నాడు, "అతను నా తండ్రి తల్లి ఏకైక కుమార్తెకు కుమారుడు" అయితే సునీల్‌కు అనిల్ ఏమవుతాడు?

ఎ) సోదరుడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) కజిన్

సమాధానం : (డి)

వివరణ : అతను అంటే పరిచయం అవుతున్న వ్యక్తి అనిల్ నా అంటే పరిచయం చేస్తున్న వ్యక్తి సునీల్.
నా తండ్రి తల్లి అంటే సునీల్ తండ్రికి తల్లి అంటే సునీల్‌కు నాయనమ్మ
నా తండ్రి తల్లి ఏకైన కుమార్తె అంటే సునీల్ నాయనమ్మకు కుమార్తె అంటే సునీల్‌కు మేనత్త.
నా తండ్రి తల్లి ఏకైక కుమార్తెకు కుమారుడు అంటే సునీల్‌కు మేనత్త కుమారుడు అంటే కజిన్.
కాబట్టి సునీల్‌కు అనిల్ కజిన్ అవుతాడు.

3. రేడియో వింటున్న ఒక బాలుని చూపిస్తూ అవినాష్ ఇలా అంటున్నాడు,
"అతను నా తల్లికి తల్లి కుమారునికి ఏకైక సోదరి భర్త కుమార్తెకు కుమారుడు" అయిన అవినాష్‌కు రేడియో వింటున్న వ్యక్తి ఏమవుతాడు?

ఎ) మేనల్లుడు బి) మనవడు
సి) సోదరుడు డి) కుమారుడు

సమాధానం : (ఎ)

వివరణ : అతను అంటే రేడియో వింటున్న బాలుడు. నా అంటే చెపుతున్న వ్యక్తి అవినాష్.
నా తల్లి తల్లి అంటే అవినాష్ తల్లికి తల్లి అంటే అవినాష్ అమ్మమ్మ.
నా తల్లి తల్లి కుమారుడు అంటే అవినాష్ అమ్మమ్మకు కుమారుడు అంటే అవినాష్‌కు మేనమామ.
నా తల్లి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త అంటే అవినాష్ మేనమామకు ఏకైకసోదరి అనగా అవినాష్ తల్లికి భర్త అనగా అవినాష్‌కు తండ్రి.
నా తల్లికి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త కుమార్తెకు అనగా అవినాష్ తండ్రికి కుమార్తె అనగా అవినాష్‌కు సోదరి.
నా తల్లి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త కుమార్తెకు కుమారుడు అంటే అవినాష్‌కు సోదరి కుమారుడు అంటే అవినాష్‌కు మేనల్లుడు.
అవినాష్‌కు రేడియో వింటున్న వ్యక్తి మేనల్లుడు అవుతాడు.

4. ఫొటోలో ఉన్న ఒక వ్యక్తిని చూపిస్తూ నిశాంత్ ఇలా అంటున్నాడు, "అతను నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి భర్త" అయితే నిశాంత్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతాడు?

ఎ) మేనమామ బి) మామయ్య
సి) మేనల్లుడు డి) బావ

సమాధానం : (బి)

వివరణ : అతను అంటే ఫొటోలోని వ్యక్తి నా అంటే చెపుతున్న వ్యక్తి నిశాంత్.
నా తండ్రి తల్లి అంటే నిశాంత్ తండ్రికి తల్లి అంటే నిశాంత్‌కు నాయనమ్మ.
నా తండ్రి తల్లి భర్త అంటే నిశాంత్ నాయనమ్మకు భర్త అంటే నిశాంత్‌కు తాతగారు.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుడు అంటే నిశాంత్ తాతగారికి ఏకైక కుమారుడు అంటే నిశాంత్‌కు తండ్రి.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి అంటే నిశాంత్ తండ్రికి సోదరి అంటే నిశాంత్‌కు మేనత్త.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి భర్త అంటే నిశాంత్ మేనత్తకు భర్త అంటే నిశాంత్‌కు మామయ్య.
కాబట్టి నిశాంత్‌కు ఫొటోలోని వ్యక్తి మామయ్య అవుతాడు.

5. పార్కుకు వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ నిరంజన్ ఇలా అంటున్నాడు,
"అతను నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్త" అయిన పార్కుకు వెళుతున్న వ్యక్తికి నిరంజన్ ఏమవుతారు?

ఎ) సోదరుడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) అల్లుడు

సమాధానం : (సి)

వివరణ: అతను అంటే పార్కుకు వెళుతున్న వ్యక్తి నా అంటే చెపుతున్న వ్యక్తి నిరంజన్.
నా తండ్రి అత్త అంటే నిరంజన్ తండ్రికి అత్త అంటే నిరంజన్‌కు అమ్మమ్మ.
నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుడు అంటే నిరంజన్ అమ్మమ్మ భర్తకు ఏకైక కుమారుడు" అంటే నిరంజన్ తాతయ్యకు ఏకైక కుమారుడు అంటే నిరంజన్‌కు మేనమామ.
నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్త అంటే నిరంజన్ మేనమామకు ఏకైక సోదరి భర్త" అంటే నిరంజన్ తల్లికి భర్త అంటే నిరంజన్‌కు తండ్రి.
అంటే నిరంజన్‌కు పార్కుకు వెళుతున్న వ్యక్తి తండ్రి ప్రశ్నలో పార్కుకు వెళుతున్న వ్యక్తికి నిరంజన్ ఏమవుతారు అని ఉంది. పార్కుకి వెళుతున్న వ్యక్తి నిరంజన్‌కు తండ్రి కాబట్టి అతనికి నిరంజన్ 'కుమారుడు" అవుతాడు.

రీజనింగ్

6. సినిమాకు వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ సుష్మ ఇలా అంటున్నది. "అతను నా తండ్రి అత్త యొక్క ఏకైక కుమార్తెకు భర్త కుమారుడు". అయితే సుష్మకు సినిమాకు వెళుతున్న వ్యక్తి ఏమవుతారు?

ఎ) సోదరుడు బి) మేనల్లుడు
సి) బావ డి) కుమారుడు

సమాధానం : (ఎ)

వివరణ : అతను అంటే సినిమాకు వెళుతున్న వ్యక్తి నా అంటే చెపుతున్న వ్యక్తి సుష్మ.
నా తండ్రి అత్త అంటే సుష్మ తండ్రికి అత్త అంటే సుష్మకు అమ్మమ్మ.
నా తండ్రి అత్త ఏకైన కుమార్తె అంటే సుష్మ అమ్మమ్మకు ఏకైక కుమార్తె అంటే సుష్మకు తల్లి.
నా తండ్రి అత్త ఏకైక కుమార్తెకు భర్త అంటే సుష్మ తల్లికి భర్త అంటే సుష్మకు తండ్రి.
నా తండ్రి అత్త యొక్క ఏకైక కుమార్తెకు భర్త కుమారుడు అంటే సుష్మ తండ్రికి కుమారుడు అంటే సుష్మకు సోదరుడు అవుతాడు.

7. వేదికపై ఉన్న మహిళను పరిచయం చేస్తూ అనుపమ్ ఇలా అంటున్నాడు, "ఆమె కుమారునికి తండ్రి నా తండ్రికి ఏకైన కుమారుడు" అయితే అనుపమ్‌కు వేదికపై ఉన్న మహిళ ఏమవుతారు?

ఎ) మేనకోడలు బి) సోదరి
సి) భార్య డి) కుమార్తె

సమాధానం : (సి)

వివరణ : ఆమె అంటే వేదికపై ఉన్న మహిళ
నా అంటే చెపుతున్న వ్యక్తి అనుపమ్.
ఆమె కుమారునికి తండ్రి అంటే ఆమెకు భర్త.
ఆమె కుమారునికి తండ్రి నా తండ్రికి ఏకైక కుమారుడు.
ఆమెకు భర్త అనుపమ్ తండ్రికి ఏకైక కుమారుడు అంటే అనుపమే
ఆమెకు భర్త అనుపమే. కాబట్టి అనుపమ్‌కు ఆమె అంటే వేదికపై ఉన్న మహిళ భార్య అవుతుంది.

8. ఒక మహిళను పరిచయం చేస్తూ మోహన్ ఇలా అంటున్నాడు,
"ఆమె నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య కుమారునికి భార్య" అయితే ఆ మహిళకు మోహన్ ఏమవుతాడు?

ఎ) మేనమామ బి) తాతగారు
సి) భర్త డి) మామగారు

సమాధానం : (డి)

వివరణ: ఆమె అంటే మహిళ. నా అంటే చెపుతున్న వ్యక్తి మోహన్.
నా తండ్రి భార్య అంటే మోహన్ తండ్రికి భార్య అంటూ మోహన్‌కు తల్లి.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుడు అంటే మోహన్ తల్లికి ఏకైక కుమారుడు అంటే మోహనే.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య అంటే మోహన్‌కు భార్య.
నా తండ్రి భార్యకు ఏకైన కుమారుని భార్య కుమారుడు అంటే మోహన్ భార్యకు కుమారుడు అంటే మోహన్ కుమారుడు.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య కుమారునికి భార్య అంటే మోహన్ కుమారునికి భార్య అంటే మోహన్‌కి కోడలు. మోహన్‌కు ఆమె కోడలు అవుతుంది. ప్రశ్నలో ఆ మహిళకు మోహన్ ఏమవుతారు అని ఉంది. కాబట్టి ఆమెకు మోహన్ మామగారు అవుతారు.

9. విక్రమ్‌ను పరిచయం చేస్తూ ఉష ఇలా అంటున్నది, " అతను నా సోదరులలో ఒక సోదరునికి ఏకైక కుమారుడు" అయితే ఉషకు విక్రమ్ ఏమవుతాడు?

ఎ) కుమారుడు (బి) మేనల్లుడు
సి) అల్లుడు డి) మనుమడు

సమాధానం : (బి)

వివరణ: అతను అంటే విక్రమ్
నా అంటే చెబుతున్న వ్యక్తి
నా సోదరులలో ఒక సోదరుడు అంటే ఉష సోదరులలో ఒక సోదరుడు అంటే ఉషకు సోదరుడే
నా సోదరులలో ఒక సోదరునికి ఏకైక కుమారుడు అంటే ఉషకు సోదరుని కుమారుడు అంటే ఉషకు మేనల్లుడు.

అడ్మిషన్స్

ఎన్‌టిఆర్ హెల్త్ వర్సిటీ

విజయవాడలోని డాక్టర్ ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీ పిహెచ్‌డి కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: మోడ్రన్ మెడిసిన్, డెంటల్ సైన్సెస్, ఆయుష్, ఫిజియోథెరపీ, నర్సింగ్, నేచురోపతి, అలైడ్ సైన్సెస్.
అర్హత: సంబంధిత విభాగంలో మాస్టర్స్ డిగ్రీ.
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్
చివరి తేదీ: 2018 జనవరి 20
చిరునామా: Convener, Ph.D. Admissions - 2017-18, Dr. NTR University of Health Sciences, Vijayawada.
వెబ్‌సైట్:http://ntruhs.ap.nic.in/Admissions/2017/phd/PhDNotification2017.htm

ఎఫ్‌టిఐఐ & ఎస్‌ఆర్‌ఎఫ్‌టిఐ జెఇటి-2018

కోల్‌కతాలోని ఫిల్మ్ & టెలివిజన్ ఆఫ్ ఇండియా(పుణె), సత్యజిత్‌రే ఫిల్మ్ & టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్(కోల్‌కతా) సంయుక్త ఆధ్వర్యంలో వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నాయి.
జాయింట్ ఎంట్రెన్స్ టెస్ట్(జెఇటి)-2018
ఫిల్మ్ కోర్సులు
విభాగాలు: డైరెక్షన్ & స్క్రీన్‌ప్లే రైటింగ్, సినిమాటోగ్రఫి, ఎడిటింగ్, సౌండ్ రికార్డింగ్ & సౌండ్ డిజైన్, ఆర్ట్ డైరెక్షన్ & ప్రొడక్షన్ డిజైన్, యార్టింగ్, ఫీచర్ ఫిల్మ్ స్క్రీన్‌ప్లే రైటింగ్, ప్రొడక్షన్ - ఫిల్మ్ &టెలివిజన్, యానిమేషన్ సినిమా.
టీవీ కోర్సులు
విభాగాలు: డైరెక్షన్ - ప్రొడక్షన్ ఫర్ ఎలక్ట్రానిక్ & డిజిటల్ మీడియా, ఎలక్ట్రానిక్ సినిమాటోగ్రఫి, వీడియో ఎడిటింగ్, సౌండ్ రికార్డింగ్ & టెలివిజన్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్ & డిజిటల్ మీడియా మేనేజ్‌మెంట్, రైటింగ్ ఫర్ ఎలక్ట్రానిక్ & డిజిటల్ మీడియా.
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 25
వెబ్‌సైట్: http://www.ftiindia.com/admission.html

నర్సంపేట

డీవైఎఫ్ఐ మండల కమిటీ...

దుగ్గొండి, డిసెంబర్ 31 : మండల డీవైఎఫ్ఐ కమిటీని ఆదివారం జిల్లా కార్యదర్శి రుద్రప్రసాద్ ఎంపిక చేశారు. మండల కన్వీనర్‌గా కనెనపోయిన చంద్రమౌళి, అనిల్, రమేశ్, శివ, ప్రవీన్, సుధీర్, రాజ్‌కుమార్‌లు ఎంపికయ్యారు. కార్యక్రమంలో బాబు, కృష్ణ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, మనోజ్‌లు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక భావంతోనే సన్మార్గంలో పయనిస్తారు

త్రిదండి దేవనాద జీయర్‌స్వామి

చెన్నారావుపేట డిసెంబర్ 31 : ఆధ్యాత్మిక భావంతోనే ప్రతీ ఒక్కరు సన్మార్గంలో పయనిస్తారని త్రిదండి దేవనాద జీయర్‌స్వామి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని సిద్ధేశ్వారాలయాన్ని ఆయన సందర్శించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ త్రిదండి చినజియర్‌స్వామి ఆదేశాల మేరకు లోక కల్యాణ ప్రాప్తి కోసమే ఆలయాలను సందర్శిస్తున్నామన్నారు. మానవీయ విలువలతో పాటు మానసిక ప్రశాంతత చేకూరేందుకు భక్తి భావం ఎంతో దోహదం చేస్తుందన్నారు. ఆధ్యాత్మిక భావం, చారిత్రక ఆలయాలు భావితరాలకు అందించే బాధ్యత హిందూ సమాజంపై ఉందన్నారు. కుల, మతాలకతీతంగా హిందూ సంప్రదాయాన్ని కాపాడుకోవాలన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ కంది గోపాల్‌రెడ్డి, జడ్పీటీసీ రాంరెడ్డి, కృష్ణయ్య, అడుప సత్తయ్య, భాస్కరాచారి తదితరులు పాల్గొన్నారు.


సిద్దేశ్వర ఆలయంలో భక్తులతో దేవనాద జీయర్‌స్వామి

యాసంగి సాగుకు 'మాధన్నపేట' నీటి విడుదల

నర్సంపేట, డిసెంబర్ 31 : మండలంలోని వేలాది ఎకరాల పంట భూములకు సాగునీరందించే మాధన్నపేట చెరువు పెద్దకాల్వ కింద యాసంగి సాగుకు ఆదివారం తూము నీటిని నర్సంపేట నగర పంచాయతీ ఛైర్మన్ నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, ఆయకట్టు రైతు నాడెం శాంతికుమార్, చిలువేరు కుమారస్వామి, ఐబీ వర్క్ ఇన్‌స్పెక్టర్ కుమార్‌లు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాగునీటిని వృథా చేయకుండా తైబందీ ఖరారైన ఆయకట్టులో రైతులు నారుమళ్లను పోసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మండల శ్రీనివాస్, రైతులు నాడెం సారంగపాణి, బన్న రాజయ్య, నూనె నర్సయ్య, తాటికొండ కొంరయ్య, తదితరులు పాల్గొన్నారు.


నీటిని విడుదల చేస్తున్న దృశ్యం

అయ్యప్ప స్వామికి జలక్రీడలు


పాకాలలో అయ్యప్పస్వామి జలక్రీడల్లో పాల్గొన్న భక్తులు

ఖానాపురం: పాకాలసరస్సులో అయ్యప్ప స్వామికి ఆదివారం కనులపండువగా జలక్రీడలు నిర్వహించారు. గురుస్వామి వేణు ఆధ్వర్యంలో స్వామికి అష్టాభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, జడ్పీటీసీ ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, ఖానాపురం సర్పంచ్ తక్కళ్లపల్లి రమేష్, నర్సంపేట అయ్యప్ప దేవాలయ కార్యదర్శి డీఎస్ఆర్ మూర్తి దంపతులు, గురుస్వాములు వీరస్వామి, నారాయణ, రాంరెడ్డి, సారంగం, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు 'పెద్ది' పల్లె ప్రగతి యాత్ర

దుగ్గొండి, డిసెంబర్ 31 : మండలంలోని తిమ్మంపేట, మహ్మదాపురం, మల్రిపల్లి, చలపర్తి గ్రామాలలో సోమవారం సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ ఛైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన పల్లె ప్రగతి కొనసాగుతుందని టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ తెలిపారు. తిమ్మంపేటలోని దొనపాటి సాంబరెడ్డి ఇంట్లో పెద్ది ఆదివారం రాత్రి పల్లె నిద్ర చేశారన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తామన్నారు.

పరకాల

'సమష్టి కృషితో గ్రామాభివృద్ధి'

దామెర, డిసెంబర్ 31: ప్రజలు, ప్రజాప్రతినిధుల సమష్టి కృషితో గ్రామాభివృద్ధి సాధ్యమని గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ బిల్లా రమణారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం లో ఆయన మాట్లాడారు. జాకీర్అలీ, శంకర్, స్వామి, బొబ్బిలి, కిషోర్, గణేష్ పాల్గొన్నారు.



ప్రతిన బూనిన రమణారెడ్డి

జీవితాలను నాశనం చేసుకోవద్దు



సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ సుధీంద్ర

పరకాల, డిసెంబర్ 31: మానవుల విలువైన జీవితాలను విన్యాసాల కోసం నాశ నం చేసుకోవద్దని పరకాల ఏసీపీ సుధీంద్ర అన్నారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో విలే కరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2016లో రోడ్డు ప్రమాదాలలో 38 మృతిచెందగా 2017 లో 29మంది మృతి చెందారని అన్నారు. 2017లో ఏసీపీ పరిధిలో 1547 డ్రంక్ అండ్‌డ్రైవ్ కేసులు నిర్వహించగా అందులో పరకాల 1049, ఆత్మకూర్ 498కి కేసులు

పరకాల ఏసీపీ వైవీఎస్ సుధీంద్ర

నిర్వహించగా 62మందికి జైలుశిక్ష పడిందని అన్నారు. అదేవిధంగా గత ఏడాది 66మందికి రోడ్డు ప్రమాదంలో గాయాలు కాగా ఈ ఏ డాది 52 మందికి గాయాలయ్యాయని అన్నా రు. 2018లో మనరక్షణ కార్యక్రమం, రోడ్డు భద్రత నూతన టెక్నాలజీతో ముందుకు పోవడం జరుగుతుందని పేర్కొన్నారు. నేర వ్యవస్థను సాధ్యమైనంత మేరకు తగ్గించడం జరుగుతుంది. పోలీస్ స్టేషన్ల పరిధిలో వృద్ధులకు బట్టల పంపిణీ, యూత్‌ను మేల్కొలుపుట, విద్యార్థులకు ఉచిత పెన్నులు, పెన్సిళ్లు, నోట్‌బుక్స్ పంపిణీ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. సీపీ ఆదేశాల మేరకు సమర్థ్ కార్యమంతో 1515మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించామన్నారు. అదేవిధంగా రాబోయే కాలంలో ఇంగ్లీషుపై విద్యార్థులకు పాఠశాలల్లో అవగాహన సదస్సులు నిర్వ హిస్తూ ఎదుటివారితో ఇంగ్లీషులో మాట్లాడే విధానాలను నేర్పిస్తామని పేర్కొన్నారు. నూ తన సంవత్సర వేడుకలకు డీజే సౌండ్ సిస్టాలకు అనుమతులు లేవని స్పష్టం చేశారు. డిసెంబరు 31 పురస్కరించుకొని రాత్రి 8 గంటల నుండి తెల్లవారు జామున 5గంటల వరకు డ్రంక్అండ్‌డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని ఇందులో దొరికినవారికి తప్పని సరిగా జైలుశిక్ష నిర్వహించడం జరుగు తుందని అన్నారు. కార్యక్రమంలో సీఐ జాన్ నర్సింహులు, ఎస్సైలు శ్రీకాంత్‌రెడ్డి, సర్వర్‌లు ఉన్నారు.

ఇంటర్వ్యూ



బహిరంగ మల విసర్జన రహిత మండలమే లక్ష్యం

సంతోష్‌కుమార్, ప్రత్యేక అధికారి, దామెర

ప్రశ్న: మండలంలో ఎలాంటి అభివృద్ధి ప నులు చేసేందుకు లక్ష్యంగా నిర్ణయించారు ?

జవాబు: మండలంలోని అన్ని గ్రామాల్లో వంద శాతం బహిరంగ మలవిసర్జన ర హిత గ్రామాలుగా చేసేందుకు లక్ష్యంగా నిర్ణయించాం. సంపూర్ణ ఓడీఎఫ్ మం డలంగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యం.

ప్రశ్న: మండల పరిధిలో ఎన్ని గ్రామాలు ఉన్నాయి ?

జ: మొత్తం 13 రెవెన్యూ గ్రామాలు(గ్రామ పంచాయతీలు) ఉన్నాయి.

ప్రశ్న: ఇప్పటి వరకు ఎన్ని ఓడీఎఫ్ గ్రా మాలుగా ప్రకటించారు ?

జ: ఇప్పటి వరకు 9 గ్రామాలను సంపూర్ణ గ్రామాలుగా ప్రకటించాం.

ప్రశ్న: గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మా ణాలకు ఎం చర్యలు తీసుకుంటున్నారు ?

జ: మరుగుదొడ్ల నిర్మాణం కోసం ఆయా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, ప్రజల భా గస్వామ్యంతో అవగాహన కల్పిస్తున్నాం.

ప్రశ్న: ఎన్ని మరుగుదొడ్లు మంజూరు అయ్యాయి ?

జ: వివిధ గ్రామాల్లో 1352 మరుగు దొడ్లు మంజూరు అయ్యాయి.

ప్రశ్న: మంజూరైన మరుగుదొడ్లలో ఎన్ని పూర్తి అయ్యాయి ?

జ: ఇప్పటి వరకు 1072 మరుగుదొడ్లు పూర్తి అయ్యాయి. మిగిలినవి 280 వివరి దశ నిర్మాణంలో ఉన్నవి.

ప్రశ్న: ఎప్పటి వరకు వంద శాతం ఓడీఎఫ్ సాధించాలనుకుంటున్నారు ?


జ: జనవరి వరకు అన్ని గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణం చేయించి, సంపూర్ణ ఓడీఎఫ్ మండలంగా తీర్చిదిద్దడంలో భాగంగా నిత్యం మానిటరింగ్ చేస్తున్నాం.

ప్రశ్న: మరుగుదొడ్ల నిర్మాణంలో మహిళల పాత్ర ఏమిటి ?

జ: ప్రతీ ఇంటి ఆవరణలో మరుగుదొడ్ల నిర్మాణం సమాజంలోని మహిళల ఆత్మ గౌరవం ఆధారపడి ఉంది.

-దామెర

మార్కెట్ ధరలు



టమోటా:	రూ.10
వంకాయలు:	రూ.40
పచ్చి మిర్చి:	రూ.40
బెండకాయలు:	రూ.40
బీరకాయలు:	రూ.80
క్యారెట్:	రూ.40
బీట్‌రూట్:	రూ.50
దొండకాయ:	రూ.40
క్యాబేజీ:	రూ.30
కొత్తిమీర:	రూ.10
ఆలుగడ్డ	రూ.40
ఉల్లిగడ్డ	రూ.30

- దామెర

'ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు'



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

శాయంపేట, డిసెంబరు 31: టీఆర్ఎస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని టీజేఏసీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు అంబటి శ్రీనివాస్ విమర్శించారు. ఆదివారం మండల కేంద్రంలో డివిజన్ కన్వీనర్ దామెర రవీందర్ అధ్యక్షతన జరిగిన జేఏసీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం కోసం కోదండరాం నాయ కత్వంలో జేఏసీ అలుపెరుగని పోరాటాలు చేసిందని గుర్తుచేశారు. రాష్ట్రం ఏర్పడితే ప్రజల సమస్యలు తీరుతాయని ప్రజలు కల లు కన్నారని కాని రాష్ట్రం ఏర్పాటు అనంతరం గద్దెనెక్కిన కేసీఆర్ ప్రభుత్వం నిరుద్యోగ యువతి యువకులకు ఉపాధి అవ కాశాలు కల్పించకుండా మోసం చేస్తోందని మండిపడ్డారు. రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించకుండా ప్రజల జీవి తాలతో కేసీఆర్ ప్రభుత్వం ఆడుకుంటోందని అన్నారు. రాబోయే రోజుల్లో టీ జేఏసీ ప్రత్యా మ్నాయ రాజకీయ శక్తిగా ఏర్పడి ప్రజా సమస్యలే లక్ష్యంగా పని చేయనున్నదన్నారు. రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వానికి ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో టీజేఏసీ వరం గల్ రూరల్ జిల్లా కన్వీనర్ బోనగాని రవీందర్, కో-ఆర్డినేటర్ జావిద్, ఎన్ పీఆర్‌డీ ఇండియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ మున్నా, శాయంపేట వైస్ ఎంపీపీ జయపాల్ రెడ్డి, నాయకులు బొట్ల పవన్, దుబాసి కృష్ణమూర్తి, చల్లా సమ్మిరెడ్డి, అంబాల మల్ల య్య, డోలె రామరావు, కాశేశ్వరపు నర్సయ్య, గడ్డమీది కర్ణాకర్, కూతాటి రాజు, కత్తి మహిపాల్, కత్తి మొగిలి, గజ్జి శ్యామేల్, కత్తి ఓదేల్, మధుసూదన్, మహేందర్, గజ్జి అనిల్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జోరుగా రంగుల అమ్మకాలు

పరకాల, డిసెంబరు 31: నూతన సంవత్సర వేడుకలను పురస్క రించుకొని పరకాలలో రంగుల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. మహిళలు పెద్ద ఎత్తున రం గులు కొనుగోలు చేస్తున్నారు. వేడుకలను పురస్కరించుకొని తమ ఇళ్ల ఎదుట రంగు రంగుల ముగ్గులతో పాటు నూతన సంవ త్సర శుభాకాంక్షలను తెలిపేందుకు రంగులు కొనుగోలు చేశారు. దీంతో పట్టణంలో గతంలో ఎన్నడూ లేని విధంగా రోడ్ల వెంబడి రంగుల అమ్మకాల దుకాణాలు ఏర్పాటు చేశారు.



రంగులను కొనుగోలు చేస్తున్న ప్రజలు

'హామీలను నెరవేర్చని ప్రభుత్వం'

పరకాల, డిసెంబరు 31: ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని తెలంగాణ ప్రభుత్వం నెరవేర్చలేదని టీడీపీ జిల్లా అధ్యక్షుడు గన్నోజు శ్రీనివాసాచారి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పేరుకు గొప్పలు చెప్పుకోవడం తప్ప నియోజకవర్గంలో పెద్దగా అభివృద్ధి ఏం జరగలేదని ఆరోపించారు. రాబోయే రోజుల్లో టీడీపీ జెండాను పరకాల పోరుగడ్డపై ఎగురవేయడం ఖాయమని పేర్కొన్నారు.

రెండు రోజులు వ్యవసాయ మార్కెట్ బంద్

పరకాల, డిసెంబరు 31: నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని పరకాల వ్యవసా య మార్కెట్ రెండు రోజులు బంద్ చేస్తున్నట్లు వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి రెడ్డి నాయక్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 1వ తేదీ నూతన సంవత్సర వేడుకలు, రెండో తేదీన మంగళవారం వారాంతపు సెలవు ప్రకటించడం జరిగిందని తెలిపారు. రైతులు తమ ఉత్పత్తులను బుధవారం మార్కెట్‌కు తీసుకురావాలని పేర్కొన్నారు.

రైతు జేఏసీ గ్రామకమిటీ ఎన్నిక

పరకాల రూరల్, డిసెంబరు 31: పరకాల మండలంలోని ముస్త్యాలపల్లి రైతు జేఏసీ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు రైతు జేఏసీ సమన్వయ కర్త కొలుగూరిరాజేశ్వర్‌రావు అన్నారు. గ్రామ రైతు జేఏసీ అధ్యక్షుడిగా లాడె రవీందర్, ఉపాధ్యక్షుడిగా పెద్ద సారయ్య, ప్రధాన కార్యదర్శిగా మచ్చ రవీందర్, కార్యదర్శిగా రాజు, కోశాధికారిగా లాడె రాములు, ప్రచార కార్యదర్శిగా బొట్ల సం దీప్, గౌరవ సలహాదారుడిగా ఆదిరెడ్డి, అల్లపురం శంకర్‌రావులను ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్య క్రమంలో మండల రైతులు, నాయకులు వీరమల్ల మల్లారెడ్డి, చాడ రవీందర్‌రెడ్డి, దుగ్యాల శ్రీనివాసరావు, చిట్టిరెడ్డి రత్నాకర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

'టీఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి'

పరకాల, డిసెంబరు 31: టీఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి అని జిల్లా గ్రంథాలయాల చైర్మన్ బొచ్చు వినయ్ అన్నారు. ఆదివారం స్థానిక డీపీఆర్ గార్డెన్‌లో టీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో డిసెంబర్ 31ని పురస్కరించుకొని కేక్ కట్‌చేసి ముందస్తు నూతన సంవత్సర శుభా కాంక్షలు చెప్పుకున్నారు. ఈ సందర్భంగా వినయ్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గంలో ఎనలేని అభివృద్ధి జరిగిందని అన్నారు. ముఖ్యంగా పరకాల నియోజకవర్గంలో డబుల్ బిటీరోడ్లు, అంతర్గత సీసీరోడ్లు, సైడ్‌డ్రైనేజీలు, కులసంఘాల కమ్యూ నిటీ హాల్‌లు, నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూంలు ఇలా ఎన్నో రకాలుగా అభివృద్ధి చెందిందని దానికిగాను ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఎనలేని కృషి చేశారని అన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

'ఉపాధ్యాయులు వృత్తి ధర్మాన్ని పాటించాలి'

దామెర, డిసెంబర్ 31: ఉపాధ్యాయులు తమ వృత్తి ధర్మాన్ని పాటించాలని మండ విద్యా దికారి కొంగర సారయ్య తెలిపారు. మండ కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(టీపీయూఎస్) క్యాలెండర్-2018 ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీపీయూఎస్ దామెర మండల శాఖ అధ్యక్షుడు వడ్లకొండ కుమారస్వామి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంఈఓ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో టీపీయూఎస్ ప్రధాన కార్యదర్శి వెల్లండి సదానందం, ఎల్లయ్య, కృష్ణకిషోర్, రామనాథం, రమణయ్య, నరహరి, విజయ్‌కుమార్, తిరువెంకటాచార్యులు, సురేందర్, అయోధ్యరామయ్య, తదితరులు పాల్గొన్నారు.

పిల్లా వయ్యారి పిల్లా వీడియో పాట ఆవిష్కరణ

పరకాల, డిసెంబర్ 31: పిల్లా వయ్యారి పిల్లా వీడియో పాటను సీఐ జాన్‌నర్సింహులు ఆదివారం ఆవిష్కరించారు. పట్టణానికి చెందిన గూడెల్లి రంజిత్ దర్శకత్వం వహించగా డబ్బాల రవి నటుడుగా పాల్గొన్న ఈ పాటను యూట్యూబ్‌లో ఆవిష్కరించారు. సీఐ మాట్లాడుతూ యువత చేస్తున్న ప్రయత్నానికి ప్రతీ ఒక్కరి సహకారం ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బొచ్చు దిలీప్, ఇనుగాల రమేష్, బండి సమ్మయ్య, గూడెల్లి సదన్‌కుమార్, మొగిలి ఉన్నారు.

ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాల్సిన బాధ్యత సీఎందే..

ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి ప్రణయ్‌దీప్



సమావేశంలో మాట్లాడుతున్న ప్రణయ్‌దీప్

నర్సంపేట, డిసెంబర్ 31: ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించే విషయంలో ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి కల్లెపెల్లి ప్రణయ్‌దీప్‌మాదిగ అన్నారు. నర్సంపేటలో ఆదివారం ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్ ముఖ్యనాయకుల సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి తన చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ సోమవారం నుంచి ఈ నెల 5 వరకు చేపట్టే నిరహార దీక్షలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తడుగుల విజయ్‌కుమార్, హన్మకొండ ఆనంద్, సందీప్, సంజీవ, సాల్మాన్, మాదాసి బాబు, రాజు, నరేష్, రాజేష్, కొమురయ్య, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

'పెద్ది' వి అవకాశవాద రాజకీయాలు'

చెన్నారావుపేట డిసెంబర్ 31 : రాజకీయ పబ్బం గడపుకోడానికే నియోజకవర్గంలో టీఆర్ఎస్ నాయకుడు పెద్ది సుదర్శన్‌రెడ్డి పల్లె ప్రగతి నాటకాలు ఆడుతున్నారని సీపీఎం జిల్లా నాయకుడు పెద్దారపు రమేష్ విమర్శించారు. ఆదివారం మండలంలోని లింగాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన సీపీఎం కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలో దళితులకు మూడు ఎకరాల భూమి, డబుల్ బెడ్‌రూం, నిరుద్యోగులకు ఉపాధి కల్పన, పోడు రైతులకు హక్కు పత్రాలు, మహిళలకు పావుల వడ్డీ రుణాలు అమలు చేయడంలో విఫలం చెందిందన్నారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక పేదలకు భూ పంపిణీ ఎంత మందికి అందించారో ప్రకటించాలన్నారు. గ్రామాల్లో తిరుగుతున్న పెద్ది సుదర్శన్‌రెడ్డి కల్లబొల్లి మాటలతో ప్రజలను మాయ చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి నమిండ్ల స్వామి, కట్టయ్య, నర్సయ్య, చేరాలు, రవి, రాజు, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

మగ్దుంపురంలో రేపటి నుంచి ఎన్ఎస్ఎస్ క్యాంప్

చెన్నారావుపేట డిసెంబర్ 31 : మండలంలోని మగ్దుంపురం గ్రామంలో సిద్ధార్థ డిగ్రీ విద్యార్థులతో జనవరి 2నుంచి జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించనున్నట్లు కళాశాల డైరెక్టర్ గోగుల ప్రభాకర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వారం రోజుల పాటు విద్యార్థులతో నిర్వహించనున్న ఈ కార్యక్రమాన్ని గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

'ఉద్యోగుల సాధన పోరాట యాత్రను జయప్రదం చేయండి'

చెన్నారావుపేట డిసెంబర్ 31 : ఉద్యోగుల సాధన పోరాట యాత్రను జయప్రదం చేయాలని ఏఐఎఫ్‌డీఎస్ వరంగల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు జన్ను రమేష్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 2న కాకతీయ యూనివర్సిటీలో ఉద్యోగుల సాధన పోరాట యాత్ర ముగింపు సమావేశం ఉంటుందన్నారు. విద్యార్థులు, నాయకులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మల్లేష్, నరేష్, బాలు, రాజు తదితరులు పాల్గొన్నారు.

సీఐగా పదోన్నతి పొందిన ఎస్సైకి అభినందన

పర్వతగిరి, డిసెంబరు 31: సీఐగా పదోన్నతి పొందిన పర్వతగిరి ఎస్సై క్రాంతికుమార్‌ను ఆదివారం పోలీసు సిబ్బంది అభినందించారు. పదోన్నతిపై ఏసీబీకి బదిలీ కావడంతో స్టేషన్ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛమందించి స్వీట్లు అందించారు. కార్యక్రమంలో సోమ్లానాయక్, రవికుమార్, గణపతి, సుధాకర్, ఆశీర్వాదం పాల్గొన్నారు.



ఎస్సైకి పుష్పగుచ్ఛం అందిస్తున్న దృశ్యం

ఇంటర్వ్యూ

జోరుగా ఉపాధి హామీ పనులు



శారద, ఏపీఎం సంగెం

ప్రశ్న : మండలంలో ఎన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనులు నడుస్తున్నాయి?

జవాబు: 24 గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పిస్తున్నాం.

ప్రశ్న: ఎంత మంది ఫీల్డ్ అసిస్టెంట్లు పని చేస్తున్నారు?

జవాబు: మండలంలో 23మంది ఫీల్డ్ అసిస్టెంట్లు విధులు నిర్వర్తిస్తున్నారు.

ప్రశ్న : ఎన్ని గ్రామాల్లో జాబ్‌కార్డులున్నాయి?

జవాబు : 24 గ్రామాల్లో 10 వేల 850 మంది కూలీలకు జాబ్ కార్డులు అందించాం.

ప్రశ్న : పనులు జరుగుతున్న సమయంలో ఎలాంటి సహాయక చర్యలు తీసుకుంటారు?

జవాబు: తాగునీటి వసతితోపాటు టార్పాలిన్‌తో తాత్కాలిక షెడ్డు వేసి ప్రమాదాలు జరిగినప్పుడు చికిత్స అందించి ఆస్పత్రికి తరలిస్తాం.

ప్రశ్న : మరుగుదొడ్ల నిర్మాణం ఎలా సాగుతోంది?

జవాబు: ప్రతీ ఇంటికి మరుగుదొడ్డిని నిర్మించేందుకు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం.

- సంగెం

హలో.. హలో..



ఫీల్డ్ అసిస్టెంట్ల నెంబర్లు

ఆశాలపల్లి పి. సంపత్	9121211480
చింతలపల్లి బి. అశోక్	9121211496
ఎల్గూర్ రంగంపేట వి. గణేష్	9121211477
ఎల్గూర్ స్టేషన్ బి. లలిత	9121211484
గాంధీ నగర్ వి. సమ్మయ్య	9121211475
గవిచర్ల ఎస్. లింగమూర్తి	9121211482
గుంటూర్‌పల్లి పి. నాగయ్య	9121211497
కాపులకనపర్తి సమ్మయ్య	9121211478
కాట్రపల్లి తిరుపతిరెడ్డి	9121211479
కొత్తగూడెం వి. రాజేందర్	9121211476
క్రిష్ణానగర్ ఎం. రాజు	9121211490
కాట్రపల్లి రవికుమార్	9121211489
లోహిత సరిత	9121211492
మొండ్రాయి వి. సూరయ్య	9121211481
నల్లబెల్లి బి. హరినాథ్	9121211486
నార్లవాయి ఎ. రాజు	9121211494
పల్లార్‌గూడ జి. దేవాసింగ్	9121211485
సంగెం ఎం. ఉపేందర్	9121211487
షాపూర్ జె. శ్రీనివాస్	9121211488
తీగరాజుపల్లి బి.సుమలత	9121211491
తిమ్మాపురం కె. సాంబరాజు	9121211495
వంజరపల్లి ఎం. శ్రీదేవి	9121211483
వెంకటాపూర్ డి. సాంబయ్య	9121211493

- సంగెం

ఆలయాలు..

సంగెం	శ్రీసంగమేశ్వరాలయం
గవిచర్ల	శ్రీరామలింగేశ్వరాలయం, సీతారామాలయం
రాంచంద్రాపురం	అభయాంజనేయ స్వామి ఆలయం
కుంటపల్లి	శివాలయం
చింతలపల్లి	శివాలయం
గుంటూర్‌పల్లి	శ్రీరామాలయం
కాట్రపల్లి	శ్రీవెంకటేశ్వరాలయం

- సంగెం

మందుబాబులపై పోలీసుల కొరడా

- జిల్లా వ్యాప్తంగా న్యూఇయర్ సందర్భంగా డ్రంకెన్ డ్రైవ్‌లు
- రోడ్లపై ఎక్కడికక్కడ నాకాబందీ
- వేడుకలు విషాదాన్ని తెచ్చిపెట్టవద్దు
- వర్ధన్నపేట ఏసీపీ మధుసూదన్

రాయపర్తి, డిసెంబర్ 31 : వరంగల్ రూరల్ జిల్లా వ్యాప్తంగా మందు బాబులపై పోలీసులు కొరడా ఝుళిపించారు. 2018 న్యూఇయర్ వేడుకల్లో భాగంగా పార్టీల పేరుతో విచ్చలవిడిగా మద్యం సేవించి రోడ్లపై వాహనాలు నడపవద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఆదేశాల జారీ చేశారు. దీంతో జిల్లాలోని పలు ప్రధాన రహదారులపై పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. మండలకేంద్రాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి, వాహనాలను తనిఖీ చేసి, డ్రైవర్లకు బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు చేశారు. అదేవిధంగా వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై వర్ధన్నపేట ఏసీపీ మధుసూదన్ ఆధ్వర్యంలో సీఐ ఆదినారాయణ, ఎస్ఐ సజ్జనపు శ్రీధర్‌లు బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షలు చేశారు. వేడుకలు విషాదాన్ని తెచ్చి పెట్టవద్దు అంటూ పోలీసులు మందుబాబులకు సూచనలు చేశారు. గ్రామాల్లో సైతం పెట్రోలింగ్ పార్టీలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు అక్కడ జరిగే పరిస్థితులను తెలుసుకున్నారు. వాహనదారులు త్రిబుల్ రైడింగ్ చేయడం వంటివి చేయవద్దని సూచనలు చేశారు. గ్రామంలో ఎక్కడ కూడా ఆకతాయిలు డీజేల పేరుతో ప్రజలను ఇబ్బంది పెట్టవద్దన్నారు. అతివేగంగా వెళ్తున్న వాహనదారులను ఆపి వారికి కౌన్సెలింగ్ చేశారు. 2018 నూతన సంవత్సరంలో సంతోషంగా అడుగు పెట్టాలని, ఎవరి కుటుంబాల్లో కూడా విషాద ఛాయలు ఉండకూడదని ఏసీపీ తెలిపారు.



రాయపర్తిలో జాతీయ రహదారిపై డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేస్తున్న పోలీసులు

ప్రతీ ఒక్కరు సహకరించాలి

- వర్ధన్నపేట ఏసీపీ మధుసూదన్



2018 సంవత్సరంలో చేసుకున్న వేడుకలు ప్రతీ ఒక్కరు గుర్తుంచుకునేలా ఉండాలి. అందరూ సంబరాలు జరుపుకుని వారి కుటుంబంతో కలిసి ఉండాలనేదే పోలీసుల కర్తవ్యం. సీపీ సుధీర్‌బాబు ఆదేశాల మేరకు ఎలాంటి అనర్థాలు జరగకుండా చర్యలు తీసుకున్నాం. ప్రజలు ఎక్కడ ఎలాంటి ఘటనలు జరిగినా మాకు వెంటనే సమాచారం అందించండి. ఫ్రెండ్లీ పోలీస్ విధానంలో భాగంగా ప్రతీ ఒక్కరు సహకరిస్తేనే శాంతి భద్రతలు అదుపులో ఉంటాయి.

మద్యం తాగి వాహనాలు నడపొద్దు

వర్ధన్నపేట, డిసెంబర్ 31 : మద్యం సేవించి వాహనాలు ఎవరు నడుపవద్దని అది చట్ట విరుద్ధమని మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి జైలు శిక్ష అమలు అవుతుందని వర్ధన్నపేట ఏసీపీ మధుసూధన్ అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మండలంలో ఎలాంటి అపశ్రుతులు జరుగకుండా ఉండడానికి వర్ధన్నపేట పోలీసులు ముందస్తు చర్యల్లో భాగంగా ఆదివారం రాత్రి వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. దీంతో వాహన చోదకులు సందులు, గొందుల గుండా వెళుతూ కనిపించారు. ముందస్తు చర్యల్లో భాగంగా మండల కేంద్రంలో పోలీసులు పలు జాగ్రత్తలు తీసుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూస్తున్నారు



బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షలు నిర్వహిస్తున్న ఏసీపీ మధుసూదన్

వెలమ సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

వర్ధన్నపేట, డిసెంబర్ 31 : వెలమ సంక్షేమ పరపతి సంఘం, వెలమ సంఘం 2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీ గార్డెన్స్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి వరదారాజేశ్వర్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం ప్రతినిధులు రాజకీయాలకతీతంగా ఏకతాటిపై నిలిచి గ్రామాభివృద్ధికి తమదైన ముద్రవేస్తూ ముందుకు సాగాలన్నారు. అనంతరం పలు సమస్యలపై చర్చించారు.

ప్రధానంగా వెలమ సంఘం ఆధ్వర్యంలో శివాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమం శివరాత్రి పర్వదినం వరకు పూర్తి చేయాలని, ప్రత్యేకంగా శ్మశానవాటిక ఏర్పాటు చేయాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల కో-ఆర్డినేటర్ అల్లమనేని మోహన్‌రావు, సంఘం ప్రతినిధులు గుజ్జ కమలాకర్‌రావు, గుజ్జ సోమేశ్వర్‌రావు, గుజ్జ వీరరాఘవరావు, అల్లమనేని కమలాకర్‌రావు, వార్డు సభ్యులు ప్రదీప్‌రావు, గుజ్జ ఆనందరావు, కోదాటి దేవేందర్‌రావు, బోయినపల్లి దేవేందర్‌రావు, బొంపెల్లి వెంకటేశ్వర్లు, గుజ్జ దయాకర్‌రావు, బచ్చు గంగాధర్‌రావు, నాగినేని రామారావు, పిన్నింటి సారంగరావు తదితరులు పాల్గొన్నారు.



నూతన క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న వెలమ సంఘం ప్రతినిధులు

సంగెంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

సంగెం, డిసెంబర్ 31 : మండలంలోని పలు గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం సాయంత్రం నుంచి యువకులు విందు వినోదాలతో ఉత్సాహంగా గడిపారు. అధికారులు రాత్రి 12 గంటల వరకు మద్యం షాపులను తెరిచి ఉంచడంతో మద్యం ప్రియులు ఆనందం వ్యక్తం చేశారు. మద్యం దుకాణాల ముందు మద్యం ప్రియులు క్యూ కట్టారు. అదే విధంగా చికెన్, మటన్‌షాపులు కిటకిటలాడాయి. నూతన సం వత్సరం సందర్భంగా కొందరు ఫ్లెక్సీలను తమ అభిమాన నేతలతో కలిసి దిగిన ఫొటోలతో ఏ ర్పాటు చేసుకున్నారు. పలు గ్రామాల్లో కేక్‌లను కట్ చేసి ఆనందం పంచుకున్నారు. ఏడాది పా టు తాము పడిన ఇబ్బందులు, ఆనందోత్సవాల ను ఇతరులతో పంచుకున్నారు. గ్రామాల్లో వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై దీపక్ పర్యటిం చారు. ముఖ్యంగా గతంలో సమస్యాత్మకంగా గుర్తించిన గ్రామాల్లో పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేశారు.

2017కు ఘనంగా వీడ్కోలు...

పర్వతగిరి, డిసెంబరు 31 : 2017వ సంవత్సరానికి ప్రజలు ఘనంగా వీడ్కోలు పలుకతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లో గ్రామస్థులు కేక్‌లు కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. కేక్‌లను విక్రయించే దుకాణాలు కిక్కిరిసాయి. పలు ఇళ్లముందు అందంగా రంగవల్లులను తీర్చిదిద్దారు. యువకులు ఫుల్‌జోష్‌తో ద్విచక్రవాహనాలపై తిరుగుతూ కేరింతలు కొట్టారు.

'చెరువు శిఖాన్ని రక్షించాలి'

పర్వతగిరి, డిసెంబరు 31: మండలంలోని అన్నారంషరీఫ్ గ్రామంలోని దర్గాచెరువు శిఖాన్ని పరిరక్షించాలని మహాత్మాయూత్ అధ్యక్షుడు గాడిపెల్లి రాజబాబు అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలోని చెరువుశిఖాన్ని పలువురు నాయకులు అక్రమంగా పట్టాలు చేయించుకున్నారని, వాటితో బ్యాంకుల్లో లక్షల్లో రుణాలు పొందారని ఆరోపించారు. పదేళ్లుగా దర్గాచెరువు శిఖాన్ని ఇష్టారీతిన పట్టాలు చేయించుకుని రుణాలు పొందుతున్నారని, రెవెన్యూ అధికారులు చెరువు శిఖం భూములపై సర్వే నిర్వహించి అక్రమంగా చేయించుకున్న పట్టాలను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు ఎస్‌కే లాల్‌మహ్మద్, రాజు, అజయ్, చంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

'మత్స్యశాఖ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి'

పర్వతగిరి, డిసెంబరు 31: మత్స్యశాఖ ద్వారా అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మత్స్యశాఖ ఫీల్డ్‌ఆఫీసర్ హరీష్ అన్నారు. ఆదివారం మండలంలోని కొంకపాక గ్రామంలో మత్స్యకారులకు పలు పథకాలపై అవగాహన కల్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. మత్స్యశాఖ ద్వారా ప్రభుత్వం అందించే పథకాలను ఉపయోగించుకుని ఆర్థికంగా స్థిరపడాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది యశ్వంత్, మత్స్యకారులు అనిల్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

రేపు ఎస్సీ రుణాల యూనిట్ల పంపిణీ

నెక్కొండ, డిసెంబర్ 31: ఎస్సీలకు ప్రభుత్వం అందిస్తున్న రుణాల యూనిట్లను ఈ నెల 2న పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీవో సాహితీమిత్ర ఆదివారం తెలిపారు. 2016-17 ఆర్థిక సంవత్సరానికిగాను మండలంలోని గ్రామాలకు చెందిన ఎస్సీ రుణాల లబ్ధిదారులకు యూనిట్ల పంపిణీ మేళా నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఉదయం 11 గంటలకు లబ్ధిదారులు హాజరుకావాలని ఆమె కోరారు.

తెలంగాణ తెచ్చింది, అభివృద్ధి చేసేది మేమే..

పల్లె ప్రగతిలో రాష్ట్ర పౌర సరఫరాల కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్ రెడ్డి



మహిళా సంఘాలతో మాట్లాడుతున్న పెద్ది సుదర్శన్ రెడ్డి

నల్లబెల్లి, డిసెంబర్ 31 : పోరాడి తెలంగాణను తెచ్చింది మేమే.. అభివృద్ధి చేసేది మేమే...అని రాష్ట్ర పౌర సరఫరాల కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని అర్వయ్యపల్లె, శనిగరం, బిల్యానాయక్ తండ, రాంతీర్థం, అర్షనపల్లి, పోచంపల్లి, బోల్లోనిపల్లె గ్రామాల్లో ఆయన పల్లెప్రగతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాలలో ఉదయం నుంచి రాత్రి వరకు పాదయాత్ర నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశాలలో మాట్లాడుతూ పల్లెప్రగతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గతంలో ఆంధ్ర పాలకుల పాలనలో కోల్పోయిన శాశ్వత మౌలిక అభివృది తెలంగాణ ప్రభుత్వం తీరుస్తుందన్నారు. అందుకోసమే అసరా పింఛన్ల రూ. వెయ్యి, గౌడలకు రూ.వెయ్యి పింఛన్లు అందించడంతో పాటు ఎక్సైజ్ పన్ను రద్దు, దళితులకు 3 ఎకరాల భూమి పంపిణీ, గ్రామాల అభివృద్ధి పనులకు సీఎం కేసీఆర్ ప్రత్యేక అభివృద్ధి నిధులను మంజూరు చేశారన్నారు. పల్లెప్రగతిలో గుర్తించిన పనులను ఏడాదిలో పూర్తిచేస్తామని ఆయన హామీ ఇచ్చారు. నర్సంపేట డివిజన్‌లో రెండు పంటలకు శాశ్వతంగా సాగునీరు అందించేందుకు చేపట్టిన దేవాదుల పైప్‌లైన్ నిర్మాణం పనులు వచ్చే ఖరీఫ్ నాటికి పూర్తి చేస్తామని ఆయన చెప్పారు. గ్రామాలలో తక్షణ అభివృద్ధి పనుల కోసం రూ.20 నుంచి 25లక్షల నిధులను మంజూరు చేస్తున్నట్లు ఆయన ఆయా గ్రామాలలో ప్రకటించారు. గొల్లకుర్మల ప్రతీ కుటుంబ సభ్యుడికి రూ.లక్ష సబ్సిడీ అందించి గొర్రెల పథకాన్ని ప్రభుత్వం కొనసాగిస్తున్నదన్నారు.

శనిగరంలో పల్లె ప్రగతికి మహిళలు బతుకమ్మలతో స్వాగతం పలికారు. బతుకమ్మ చెరువు వద్దకు వెళ్లడానికి దారి, బతుకమ్మ విగ్రహాలను ఏర్పాటు చేయాలని పెద్దిని కోరగా, స్థలాన్ని చూపిస్తే, రోడ్డు నిర్మాణానికి నిధులను మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. వందశాతం ఓడీఎఫ్ గ్రామంగా తీర్చిదిద్దాలని గ్రామస్థులను ఆయన కోరారు.

పార్టీలో చేరికలు...

అర్శనపల్లి మండల ప్రాదేశిక సభ్యురాలు మాలోతు సంధ్యారాణి, టీడీపీ మండల కమిటీ ప్రధాన కార్యదర్శి మాలోతు ప్రతాప్‌సింగ్‌తోపాటు అతడి అనుచరులు, గోవిందాపురం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ది సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు.

కార్యక్రమంలో ఎంపీపీ బానోతు సారంగపాణి, వైస్ఎంపీపీ పాలెపు రాజేశ్వర్‌రావు, మాజీ జడ్పీటీసీ బానోతు హరినాథ్‌సింగ్, డివిజన్ నాయకులు నళినీనారాయణ, మండల అధ్యక్ష, కార్యదర్శులు ఊడుగుల ప్రవీణ్‌గౌడ్, మామిండ్ల పెద్దమోహన్‌రెడ్డి, సర్పంచులు మండ సునిత, గోపి, ఊట్కూరి అశోక్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, చేరాలు, లక్ష్మణ్, రాంబాబు, వెంకన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వార్తలు



పాకాల సరస్సు కట్టపై పర్యాటకులు

పాకాలలో పర్యాటకుల సందడి

ఖానాపురం, డిసెంబర్ 31 : పాకాల సరస్సు వద్ద ఆదివారం పర్యాటకుల సందడి నెలకొంది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన పర్యాటకులు పాకాల సరస్సు అందాలను తిలకించారు. బోటు షికారు చేస్తు చిలకలగుట్ట పకృతి అందాలను చూసి మంత్రముగ్ధులయ్యారు. పాకాల పార్కుల్లో సేదతీరి ఆనందంగా గడిపారు. నూతన సంవత్సర వేడుకలను ముందస్తుగా జరుపుకున్నారు.



గిర్నిబావిలో వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్సై భాస్కర్‌రెడ్డి

వాహనాల తనిఖీ

దుగ్గొండి, డిసెంబర్ 31 : మండలంలోని గిర్నిబావిలోని ప్రధాన రహదారిపై ఆదివారం ఎస్సై భాస్కర్‌రెడ్డి వాహనాలు తనిఖీ చేశారు. ప్రతీ వాహనం నడిపే వారిని డ్రంకెన్ డ్రైవ్ పరీక్ష నిర్వహించారు. వాహన దారుల అన్ని రకాల పేపర్లను పరిశీలన చేసి లేని వారికి జరిమానా విధించారు. కార్యక్రమంలో పీసీలు శ్రీనివాస్, దేవేందర్‌లు పాల్గొన్నారు.



నూతన సంవత్సర ఆకారంలో చిత్రం

చిత్రం ద్వారా నూతన సంవత్సర శుభాకాంక్షలు

దుగ్గొండి : చిత్రం ద్వారా ఓ ఉపాధ్యాయుడు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని అడవిరంగాపురం ప్రభుత్వ పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు మన్నెం బాబు తెలంగాణ సంప్రదాయాన్ని తెలిపేలా ఓ మహిళ చేతిలో గొడుగు పట్టుకొని, మరో చేతిలో 2018 జనవరి సంవత్సరాన్ని 12 నెలల సుఖశాంతులతో ఉండాలని కోరుకుంటూ ఉన్న చిత్రం ద్వారా ఆంగ్ల అక్షరాలతో విష్ యూ ఏ హ్యాపీ న్యూ ఇయర్ చిత్రం వేసి అభినందనలు పొందారు.

నేటి నుంచి ఈ పాస్ యంత్రాల ద్వారా ఎరువుల పంపిణీ

అక్రమాలు జరగకుండా చర్యలు తీసుకున్న అధికారులు



తిమ్మంపేటలోని సొసైటీ కార్యాలయంలో నిలువ ఉన్న ఎరువులు

దుగ్గొండి, డిసెంబర్ 31: రైతులకు నేరుగా, భూమి ఆధారంగా ఎరువులు సరఫరా చేసేందుకు రంగం సిద్ధం అయింది. సోమవారం నుంచి ఈపాస్ యంత్రాల ద్వారా ఎరువులు అందించే విధానం అమలులోకి రానుంది. రైతుల ఆధార్ కార్డు ఆధారంగా ఈపాస్ యంత్రంపైన వేలు ముద్రలు తీసుకొని ఎరువులను రైతులకు ఎరువుల షాపుల నిర్వాహకులు అందించడం జరుగుతుంది. డీబీటీ(డైరెక్టు బెనిఫిషరీ ట్రాన్స్‌ఫర్) విధానం పాటించడంతో ఎరువుల సప్లయిలో అక్రమాలు జరుగకుండా, పక్కదారి పట్టకుండా ఉండడానికి, రైతుకు ప్రభుత్వం అందించే సబ్సిడీ చేరే విధంగా ఈ పద్దతిని ప్రవేశ పెట్టడం జరిగింది. ఎరువుల షాపుల వారికి ఈపాస్ యంత్రాలు ఇచ్చి వాటిపై శిక్షణ కూడా ఇచ్చారు.

భూమి ఆధారంగానే ఎరువుల సరఫరా...

రైతుకు ఉన్న భూమి ఆధారంగా ఆ భూమికి భాస్వరం, నత్రజని, డీఏపీ, యూరియా, పోటాషియం ఎంత అవసరం ఉంటుంది అనేది తెలుస్తుంది. ఇష్టానుసారం భూమిలో ఎరువులను వినియోగించకుండా కట్టుదిట్టం చేయడం జరుగుతుంది. మట్టి పరీక్షలు చేసి భూసార ఆధారంగా ఎరువుల వాడకం ఉంటుంది. దీంతో పంట దిగుబడి పెరిగే అవకాశం ఉంటుంది.

భూమిని బట్టి రైతులకు ఎరువులను విక్రయిస్తారు. రైతులకు అన్ని వేళల్లో కొరత లేకుండా ఎరువులు లభిస్తాయి. షాపుల్లో స్టాక్ వివరాలు తెలియజేస్తూ బోర్డులు ఉంచుతారు.

ఏర్పాట్లు పూర్తయ్యాయి : ఏఈవో, కిశోర్



సోమవారం నుంచి రైతులకు ఈపాస్ యంత్రాల ద్వారా ఎరువులు అందించడానికి అన్ని ఏర్పాట్లు చేశాం. శిక్షణ ఇవ్వడంతో పాటు వాటిని వినియోగించే విధానం తెలిపాం. మండలంలోని 18 షాపులకు ఈపాస్ యంత్రాలు పంపిణీ జరిగింది. మండలంలోని నాచినపల్లి, మహ్మదాపురం, మందపల్లి, దుగ్గొండి గ్రామాలకు చెందిన సొసైటీలకు కూడా యంత్రాలు ఇచ్చాం. ఎరువులు పక్కదారి పట్టకుండా డీబీటీ విధానంతో రైతులకు మేలు జరుగుతుంది.

బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్ష, కార్యదర్శుల నియామకం



సురేష్, ఉపాధ్యక్షుడు



శ్రీనివాస్, కార్యదర్శి

నెక్కొండ, డిసెంబర్ 31: జాతీయ బీసీ సంక్షేమ జిల్లా ఉపాధ్యక్షుడిగా కారింగుల సురేష్, కార్యదర్శిగా గిరగాని శ్రీనివాస్‌లను నియమించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పూజారి సాంబయ్య ఆదివారం తెలిపారు. నెక్కొండ మండలంలో బీసీల ఐక్యత కోసం చేస్తున్న కృషిని గుర్తించి జిల్లా కమిటీలోకి తీసుకున్నామన్నారు. నూతనంగా నియామకమైన సురేష్, శ్రీనివాస్‌లు మాట్లాడుతూ....తమపై ఉంచి నమ్మకాన్ని వమ్ము చేయకుండా బీసీల అభ్యున్నతికి పాటుపడుతామన్నారు. నియామకానికి సహకరించిన ఆ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి కోల జనార్దన్, సోషల్ డెమోక్రసీ రాష్ట్ర జేఏసీ ఉపాధ్యక్షుడు బండారి రవీందర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

కుమ్మరి యువసేన మండలాధ్యక్షుడుగా శ్రావణ్



శ్రావణ్(ఫైల్).

దుగ్గొండి, డిసెంబర్ 31 : మండలంలోని మహ్మదాపురం గ్రామానికి చెందిన పాలడుగుల శ్రావణ్‌ను కుమ్మరి యువసేన మండల అధ్యక్షుడిగా ఎంపిక చేసినట్లు నియోజక వర్గ ఇన్‌చార్జి చలిగంటి మల్లికార్జున్ ఆదివారం తెలిపారు. శ్రావణ్ మాట్లాడుతూ కుమ్మరి కులస్థుల అభివృద్ధికి పాటుపడుతానన్నరు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ పాలడుగుల దేవరాజ్, శ్రీనివాస్, యాకాంబరం పాల్గొన్నారు.

వాసవిక్లబ్ నూతన కమిటీ ఎన్నిక...



అధ్యక్షుడు సురేష్

ఖానాపురం : వాసవిక్లబ్, వనిత క్లబ్‌ల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు క్లబ్ గవర్నర్ గుండా ప్రకాష్ ఆదివారం తెలిపారు. మండలాధ్యక్షుడిగా కొత్త సురేష్, కార్యదర్శిగా పొద్దుటూరి వాసుదేవ్, కార్యదర్శిగా గట్టు శంకరయ్య, వాసవివనిత క్లబ్ అధ్యక్షురాలిగా ఊటుకూరి రమ్య, కార్యదర్శిగా కొత్త వరలక్ష్మి, కోశాధికారిగా రమాదేవి, డివిజన్ కోఆర్డినేటర్‌గా సాంబయ్య, జిల్లా కోఆర్డినేటర్‌గా కర్నాటి వెంకటేశ్వర్లు, కోశాధికారిగా కొండ్లె శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు.

టెన్నీస్ వాలీబాల్ చాంపియన్‌లకు కలెక్టర్ అభినందన

వర్ధన్నపేట, డిసెంబర్ 31 : టెన్నీస్‌వాలీబాల్ జాతీయస్థాయి పోటీల్లో చాంపియన్‌షిప్ సాధించిన మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు, పీఈటీలను ఆదివారం కలెక్టర్ ఆమ్రపాలి అభినందించారు. హైదరాబాద్‌లో 14 ఏళ్ల బాలికల విభాగంలో తెలంగాణ జట్టు చాంపియన్‌షిప్ సాధించడంలో కీలకపాత్ర పోషించినఅనుకావ్యాంజలి, దాడి వైష్ణవిలు, వారికి శిక్షణనిచ్చిన పీఈటీ జలగం రఘువీర్‌లను ఆమె అభినందించారు. ఇతర క్రీడాకారులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి నారాయణరెడ్డి, ఎస్‌జీఎఫ్ రూరల్ సెక్రెటరీ భిక్షపతి, పీఈటీ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు రమాకుమారి పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న కలెక్టర్ ఆమ్రపాలి

24 గంటల కరెంట్ ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానిదే..

చెన్నారావుపేట డిసెంబర్ 31: నూతన సంవత్సరంలో రైతులకు 24 గంటల కరెంటు అందిస్తున్న ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని పార్టీ మండలాధ్యక్షుడు కంది కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పల్లె ప్రగతి కార్యక్రమంలో గ్రామ, గ్రామాన అనుహ్యమైన స్పందన ఉందన్నారు. రాష్ట్ర సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ చైర్మన్ తండాలను, గ్రామాలను తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకుంటున్నామన్నారు. డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి పర్యటనను విజయవంతం చేయటంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ హంస విజయరామరాజు, ఎంపీటీసీ కుమారస్వామి, జాగృతి జిల్లా ఉపాధ్యక్షుడు ప్రదీప్ కుమార్, వీరారెడ్డి, భూక్య లింగం, రాజేష్, కుమార్, తూటి శ్రీనువాస్, రఫీ, వీరయ్యగౌడ్, తిరుమల్, నర్సయ్య, సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.





365 రోజుల గిఫ్ట్!



న్యూ ఇయర్ అంటే ... నూతన అనుభవాలు, మరిన్ని విజయాలతో సరికొత్త జీవితాన్ని మన కిచ్చే సంవత్సరం అని అర్థం. కొత్త సంవత్సరం అంటే పిల్లల పండుగ కూడా. అంటే అడగకుండానే లభించే ఈ 'ఏడాది కాలం' అనే విలువైన బహుమానాన్ని ఉపయోగించుకుంటే పిల్లల జీవితం పండుగ అవుతుంది. లేదా మరో ఏడాది దండగ అవుతుంది. అలా కాకూడదంటే కొత్త సంవత్సరం మొదలైన రోజే పిల్లలు మంచి నిర్ణయాలు తీసుకోవాలి. మరికొన్ని మంచి అలవాట్లు చేసుకోవాలి. అవేంటంటే...

కొత్త విషయాలు నేర్చుకోవడం!

పాటలు పాడటం, నచ్చిన ఆటల పోటీల్లో పాల్గొనటం, ఇష్టమైన పుస్తకాలు, వార్తాపత్రికలు చదవటం, చిన్నపాటి వ్యాయామాలు చేయటం ఇలా.. ఏవైనా మీకు నచ్చిన విషయాల మీద సమయం కేటాయించండి. దానికి సంబంధించి నిర్ణయం తీసుకొని పాటించాలి. దీనివల్ల కొత్త సంగతులు తెలుస్తాయి. ఆరోగ్యంగా ఉంటారు.

చదువుకు ఓటేయండి!

చదువులో మీకు ఇష్టమైన సబ్జెక్ట్‌ను బాగా నేర్చుకోండి. అలాగే కష్టంగా అనిపించే సబ్జెక్ట్‌ల మీద దృష్టి సారించి, మంచి మార్కులు తెచ్చుకోవడానికి ప్రయత్నించండి. దీనికోసం ఇంట్లో అమ్మ, నాన్న, అక్క, అన్నల సహాయం తీసుకోండి. అయినా ఇబ్బందిగా ఉంటే క్లాస్ టీచర్‌తో మాట్లాడండి. తరగతి పుస్తకాలకు మాత్రమే పరిమితమవకండి. మీకు నచ్చిన పుస్తకాలను ఎంచుకొని చదవండి. స్కూల్లో జరిగే వ్యాసరచన పోటీల్లో పాల్గొనండి.

ఆరోగ్యం జాగ్రత్త!

పిజ్జాలు, బర్గర్లు లాంటి చిరుతిండ్ల వల్ల ఆరోగ్యానికి హాని కలగటమే కాదు. దుబారా ఖర్చు పెరుగుతుంది. చిరుతిండ్లను మానేయాలని బంగా నిర్ణయించుకోండి. ఆరోగ్యంగా ఉంటారు. ఇంట్లో అమ్మ, నానమ్మలు వండిపెట్టిన అటుకులు, మురుకులలాంటి బలవర్థకమైన , ఆరోగ్యకరమైన చిరుతిళ్లు తినండి. ప్రతిరోజూ వ్యాయామం చేయండి. చెమట పోసేదాక ఆటలాడండి. ఈత కొట్టటం, సైకిల్ తొక్కడం లాంటి పనులు తరుచూ చేయడం వల్ల వ్యాయామంతో పాటు ఆనందం మీ సొంతమవుతుంది.





ప్రకృతికి దగ్గరగా మెలగండి!

విద్యుత్తును పొదుపుగా వాడండి. అవసరం లేనప్పుడు ఫ్యాన్లు, లైట్ల స్విచ్‌లను ఆర్పేయండి. టీవీ చూడటం తగ్గించండి. పాఠశాలకు నడిచివెళ్లండి. దీనివల్ల ఖర్చు తగ్గుతుంది. పర్యావరణానికి మేలు చేసినవారవుతారు. అలాగే మొక్కలు పెంచడం, పక్షులు, జంతువులను సాకడం లాంటి పనులు చేయండి. వీటితో స్నేహం వల్ల మీకు మంచి కాలక్షేపంతో పాటు సంతోషం లభిస్తుంది.

ఆనందంగా గడపండి!

ఎప్పుడూ చదువు, క్రమశిక్షణ అంటూ ఉంటే జీవితం బోర్ కొడుతుంది. మార్కులు అప్పటికప్పుడు సంతోషాన్నిస్తాయి. కానీ చిన్నతనంలో స్నేహితులతో కలసి ఆటలాడటం, ఈతకొట్టటం, ఇంట్లోవాళ్లతో కలసి సినిమాల కెళ్లటం, తిరునాళ్లలో తిరగటం లాంటివి ఎంతవయసు వచ్చినా తలుచుకున్నప్పుడల్లా ఆనందాన్ని పంచుతాయి. కాబట్టి వాటిని మిస్సవకండి.

హ్యాపీ న్యూఇయర్! ఆల్ ది బెస్ట్!!



ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న జంతువును తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.గుర్రం

2.horse

3. घोड़ा



సామెతలు

- అంత్య నిష్ఠూరం కన్నా ఆది నిష్ఠూరం మేలు
- అడిగే వాడికి చెప్పే వాడు లోకువ



— — దారి కనుక్కోండి

పొడుపు కథలు


పళ్లున్నా నోరు లేనిది?

తెల్లని పోలీసుకు నల్లని టోపీ


పద్యం

చెప్పులోన రాయి చెవిలోన జోరీగ
కంటిలోని నలుసు కాలిముల్లు
ఇంటిలోని పోరు ఇంతింత గాదయా
విశ్వదాభిరామ వినురవేమ

భావం : చెప్పులో పడిన రాయి, చెవి దగ్గర జోరీగ, కంటిలో పడిన నలుసు, కాలికి గుచ్చుకున్న ముల్లు, ఇంట్లో తగువులు చెప్పలేని బాధ కలిగిస్తాయి.



రంగులు వేయండి



బొమ్మ గీయండి

జంబ్లింగ్‌వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ARYE ▶ ....
2. ESFRH ▶ ....
3. ASTRT ▶ ....
4. PTYAR ▶ ....
5. ENFIDRS ▶ ....

జవాబులు


జంబ్లింగ్‌వర్డ్స్

1. YEAR
2. FRESH
3. START
4. PARTY
5. FRIENDS

సూక్తి

జీవితంలో కోట్లు సంపాదించినా కలగని ఆనందం ఒక మంచి మిత్రుడు దొరికినప్పుడు కలుగుతుంది.

- సర్వేపల్లి రాధాకృష్ణన్



చుక్కలు కలపండి

కరో...కరో జల్సా



నర్సంపేటలో రంగులను కొనుగోలు చేస్తున్న మహిళలు

- 2018 న్యూ ఇయర్ జోష్
- బేకరీ ఐటెమ్స్‌కు పెరిగిన గిరాకీ..

నర్సంపేట

తీపి, చేదుల కలయికగా వి శ్రమ అనుభవాల కలబో తగా సాగిన 2017 మరికొద్ది గంటల్లో కాలగమనంలో కలి సిపోతుంది. 12 నెలలు, 365 రోజులు ఎన్నోఘటనలు, ఎందరికో మోదం, కొందరికి ఖేదం, ఇంకొందరికి చీకట్లు , మరికొందరికి వెలుగులు. ఇలా అనేక రంగాలపై 2017 త నదైన ముద్రను వేసింది. గతించిన రోజుల్లో పొందిన ము ద్రను పాఠంగా ముందుకు సాగేందుకు అన్ని వర్గాల వారు సిద్ధమవుతున్నారు. కొత్తఏడాది(2018)కి కోటి ఆశలతో స్వా గతం పలికేందుకు సన్నద్ధమవుతున్నారు. న్యూ ఇయర్ వేడుకలను యువత ఉవ్విల్లూరుతుండగా బిన్న వర్గాల వా రు తమకు ఇష్టమున్న రీతిలో ఆనందాన్ని పంచుకునేం దుకు తహతహలాడుతున్నారు.

బేకరి ఐటమ్స్‌కు బలే గిరాకి

న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా బేకరి ఐటమ్స్‌కు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. బేకరీ షాపులవద్ద కేకు లను కొనుగోలు చేసేందుకు వస్తుండడంతో ఆ ప్రాంతం సందడిగా మారింది. అలాగే హోటళ్లలో బిర్యానీ ఆర్డర్లు పెరుగుతున్నాయి. ఆటపాటలతో కాలం గడిపేందుకు పాఠ శాలలో వేడులను ఏర్పాటు చేస్తున్నారు.

పెరిగిన రంగుల అమ్మకాలు...

కానరాని గ్రీటింగ్ కార్డుల అమ్మకాలు

నర్సంపేట పట్టణంలో ఆదివారం వివిధ రకాల రంగుల అమ్మకాలు జోరుగా సాగగా గ్రీటింగ్ కార్డుల అమ్మకాలు కానరాలేదు. 2017వ సంవత్సరం ముగిసి సోమవారం నుం చి నూతన (2018) సంవత్సరం ఆరంభం కానుండడంతో మిత్రులకు, శ్రేయోభిలాషులకు, బంధు మిత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసేందుకు యువకులు, ఉద్యోగులు, ఇతర అన్నివర్గాల వారు సెల్‌ఫోన్ ద్వారా ఎస్ ఎంఎస్‌లు, ఇంటర్‌నెట్, ఫేస్‌బుక్, వాట్సప్‌ల ద్వారా మిత్రు లకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

ఈ ఏడాది ఎక్కడ గ్రీటింగ్ కార్డులను విక్రయించే షాపులు ఏర్పాటు కాలేదు. పట్టణంలోని బస్టాండ్ సెంటర్, రాంరాజ్ థియేటర్ సమీపంలో, అంగడిసెంటర్, అంబేద్కర్ సెంటర్, పాఖాల్ రోడ్ వద నూతన సంవత్సరం సంద ర్భంగా ఇంటిముంగిళ్లలో రకరకాల రం గుల ముగ్గులు వేయడానికి అవసరమైన వివిధ రకాల రం గులను కొను గోలు చేయడానికి మహిళలు షాపుల వద్దకు పరుగులు తీస్తున్నారు. శనివారం అర్ధరాత్రి దాటాక నూతన సంవ త్సర వేడుకలను జరుగుపుకోవడానికి అవసరమైన కేక్ లను కొనుగోలు చేయడానికి జనం బేకరి షాపులకు అధిక సంఖ్యలో వస్తుండడంతో షాపుల్లో కొనుగోలు దారుల సందడి ఉంది. మిఠాయి దుకాణాల వద్ద కూడా కొనుగోలు దారుల సందడి కనిపించింది.



నూతన సంవత్సర ఆకారంలో దీపాలు పెడుతున్న యువతులు